Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 97 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 11-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం



12 SKYLINE Hyderabad

## Officials stay silent, though govt land is encroached



(District Correspondent / Skyline) Sangareddy, June.25 : Even though the Chief Minister of the state has himself ordered to protect the government lands, the authorities are not taking any actions. The encroachers are occupying the government lands and are also undertaking constructions. But the authorities are acting as if they don't know anything. Even though the complaint of the encroachment of about 500 yards of government land worth crores has filed with government officials, yet no action has been taken. An illegal has encroached 500 yards of government land in Survey No.615 opposite to Kandi Central Jail and also taken up construction. It is ironic that no action was taken even though the jail authorities complained to the revenue officials that the land was encroached upon. But it seems that the government has allotted the same place to the Vigilance Department in the past. But there are many suspicions that a private person has started construction in that place. Atleast now, the locals are demanding that the revenue authorities to respond and safeguard the government land.

గతంలో కూడా పేపర్ కు ఇంగ్లీష్ పత్రికలో ఇచ్చిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**సత్యమేవ జయతే- కంది :** కంది మండల కేంద్రం కంది గ్రామం నందు సంగారెడ్డి జిల్లా జైలు పక్కన సర్వేనెంబర్ 615 లోని వెయ్యి గజాల పైన ప్రభుత్వ భూమిని ఒక వ్యక్తి అక్రమంగా కబ్జా చేయడం జరిగింది. ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో స్థానిక ప్రజలు ఎమ్మార్వో గారికి చాలాసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఒక్కరే వెయ్యి గజాల పైన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకోని అధికారులు, నిరుపేదలు కంది ఆర్టిఏ ఆఫీస్ ఎదురుగా 100 గజాలలో అన్ని పత్రాలు ఉన్నటువంటి ప్లాటులో పేద ప్రజలు ఇంటి నిర్మాణం చేసుకుంటున్నా వారి వద్ద అధికారులు వచ్చి కూల్చి వేయడం జరిగింది. సామాన్య ప్రజలకు ఒక న్యాయం, కబ్జాదారులకు ఒక న్యాయమా ? ఇకనైనా అధికారులు మేల్కొని వెయ్యి గజాల పైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసినటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు, ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆస్తులను, కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే. ఈ విషయం స్థానిక కంది ఎమ్మార్వో గారు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.





---



# తీహార్ జైలుకు రాణా

- ప్రత్యేక విమానంలో యుఎస్ నుంచి రాణా తరలింపు
- గట్టి బందోబస్తు మధ్యపాలం విమానాశ్రయంలోదిగిన విమానం
- కట్టుదిట్టమైన భద్రతమధ్య జైలుకు ఎట్టకేలకుచిక్కిన ముంబై పేలుళ్లకుట్రదారుడు

**న్యూఢిల్లీ :** ముంబై ఉగ్రదాడుల కేసు నిందితుడు తహవూర్ హుస్సేన్ రాణాను దేశానికి తీసుకువచ్చే ప్రక్రియ పూర్తయింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. రాణాను విజయవంతంగా భారత్‌కు తీసుకువచ్చామని , అరెస్టు చేసి, తీహార్ జైలుకు ముందుగా తరలించామని ఎన్ఐఎ తెలిపింది. జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా రాణాను ఎన్ఐఎ కోర్టులో హాజరుపర్చారు. తీహార్ జైలులోని హై సెక్యూరిటీ విభాగంలోనే ఇకపై ఆయన వి చారణ జరుగుతుంది. ఇక ఆయనపై సమగ్ర విచారణకు రంగం సిద్ధం అయింది. 2008 నాటి ముంబై నరమేథం ఘటనలో ఇప్పుడు దర్యాప్తు సంస్థలు నిర్ణీత లక్ష్యం చేరుకున్నాయని ఎటువంటి ప్రతిబంధకాలు తలెత్తలేదని ప్రకటనలో వివరించారు. అమెరికాలో ఉంటున్న రాణాను చట్టపరమైన అవరోధాలు తొలిగిన తరువాత ప్రత్యేక విమానంలో ఇక్కడి పాలంవిమానాశ్రయానికి తీసుకువచ్చారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీసుకువెళ్లారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవ ఫలితం ఇది. ఈ విషయంలో తమతో పాటు అమెరికాకు చెందిన న్యాయశాఖ, యుఎస్ స్కై మార్షల్, ఇతర దర్యాప్తు సంస్థలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. అమెరికా

మిగతా 2లో

# యంగ్ ఇండియా నా బ్రాండ్ : రేవంత్ రెడ్డి

- ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు
- ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్
- సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్
- యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి వంద కోట్ల కార్పస్ ఫండ్‌కు సహకరించాలి
- కార్పొరేట్ కంపెనీలకు సీఎం రేవంత్ పిలుపు



**రంగారెడ్డి,:** ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని, అలాగే యంగ్ ఇండియా తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్ క్యాంపస్ సమీపంలోని యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. 2 కిలో బియ్యం.. ఎన్టీఆర్ బ్రాండ్ అని, హైదరాబాద్‌లో ఐటీ.. చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని, అలాగే రైతు బాంధవుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాండ్ సంపాదించుకున్నారని, ఈ రోజు తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ యంగ్ ఇండియా అన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను

మిగతా 2లో

# సాధికార కమిటీకి సర్కార్ నివేదిక

- కంచ గచ్చిబౌలిభూముల్లో సుప్రీం కోర్టు సాధికారత కమిటీ పరిశీలన పర్యావరణ,అటవీశాఖ అధికారుల భేటీ
- అవి సర్కార్ భూములే రెవెన్యూ, అటవీ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగానే నమోదు

2





2లో

# పిడుగు పాటుకు ఒక విద్యార్థి మృతి మరో విద్యార్థి గాయాలు

# గ్రామ గ్రామానికి విత్తనం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్షంగా గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం- అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంద ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వు తెలిపారు. జూన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి చేతుల మీదుగా గ్రామ గ్రామానికి విత్తనం కార్యక్రమాన్ని

మిగతా 2లో



# అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు :కెటిఆర్

**హైదరాబాద్:** ఎస్ఆర్‌డిపి పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఫలక్ నుమా ఆర్‌ఒబిని పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆరోపించారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని,శిల్పా లే అవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి అని విమర్శించారు. శాస్త్రిపురం ఆర్‌ఒబి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని అన్నారు. పూర్తయిన వాటికి

మిగతా 2లో



2లో

# అణు ఒప్పందంపై ఇరాన్ అంగీకరించకపోతే.. సైనికచర్య తప్పదు: ట్రంప్

# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్



**హైదరాబాద్ :** ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడ మే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వచ్చిందని, ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు ఆయన సూ చించారు. తొలిరోజు స్లాట్ బుకిం గ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను

మిగతా 2లో

# తీహార్ జైలుకు రాణా

ఉన్నతాధికారులు కూడా తగు విధంగా స్పందించారు.మొత్తం మీద ఆపరేషన్ సక్సెస్ , ఇక విచారణ పరిధి ఉందని తెలిపారు. ఢిల్లీలో రాణాను ముందుగా ఎక్కడికి తరలిస్తారనేది ఎన్ఐఎ కానీ ఇతర సంస్థలు కానీ వెల్లడించలేదు. రాణా ఢిల్లీకి చేరుకున్నాడని తెలియగానే స్థానిక పాటియాలా కోర్టు వద్ద హడావిడి నెలకొంది. సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక పిపి నరేందర్ మాన్ ఎన్ఐఎ తరఫున వాదన విన్పించేందుకు న్యాయస్థానానికి వచ్చారు. పాటియాల కోర్టు వద్ద విలేకరులను పోలీసు బలగాలు అనుమతించలేదు. కనీసం ఫోటోలు కూడా తీసుకోనివ్వలేదు.

**ప్రధాని మోదీ దౌత్యం ..ట్రంప్ ప్రకటన**

ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు రాణా తరలింపు , అప్పగింత విషయాన్ని ట్రంప్ వద్ద ప్రస్తావించారు. తరువాత ఈ విషయంపై కదలిక ఏర్పడింది.ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో రాణా అప్పగింతకు తాము అంగీకరిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనితో ఆయన భారత్ రప్పింత ఏర్పాట్లు జరిగాయి. అమెరికా, ఇండియా సంబంధిత నేరస్తుల తరలింపు చట్టం పరిధిలో భాగంగా రాణా తరలింపు జరిగింది. అప్పటివరకూ లాస్ ఏంజెల్స్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉన్న రాణాను తరలించారు. భారత్‌లో చట్ట ప్రక్రియను ఎదుర్కొనేందుకు రాణాను భారత్‌కు అప్పగిస్తున్నామని అప్పట్లో ట్రంప్ తెలిపారు.

ఈ పరిణామం మోదీ దౌత్య విజయంగా మారింది. తనను భారత్‌కు అప్పగించరాదని న్యాయపరంగా న్న అవకాశాలన్నింటిని రాణా వాడుకున్నారు. హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశారు. అయితే అన్ని కూడా తిరస్కరణకు గురయ్యాయి.

**లష్కరే, హర్కతుల్‌తో లింకులు**

రాణాకు నిషేధిత లష్కరే తోయిబా, హర్కతుల్ జిహాదీ ఇస్లామీ నేత అయిన డేవిడ్ కోల్‌మెన్ హెడ్లీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. లష్కరే, హర్కతుల్ సంస్థలను భారతదేశం ఉగ్రవాద సంస్థలుగా నిర్ధారించింది. ముంబై ఉగ్రవాద దాడులలో మొత్తం 166 మంది దుర్మరణం చెందారు. వీరిలో అమెరికా, బ్రిటన్ , ఇజ్రాయెల్ జాతీయులు కూడా ఉన్నారు.

అప్పట్లో ఈ ఉగ్రదాడి భయానక ఘటనగా మారింది. 10 మంది పాకిస్థానీ జాతీయులతో కూడిన ఉగ్రవాదుల బృందం జనవాసాలను టార్గెట్ చేసుకుని దాడులకు దిగింది.

ఇందులో రాణా కూడా ఉన్నారు. రాణా పాకిస్థానీ జాతీయుడు అని భారత దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే ఇప్పుడు రాణా తరలింపు నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. రాణాతో తమకు సంబంధం లేదని, అంతకు ముందెప్పుడో ఆయన పౌరుడు కావచ్చు. అయితే ఆయన కెనడాకు వెళ్లాడు.

తిరిగి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఇక పాకిస్థానీ పాస్‌పోర్టు ఆయనకు ఉందనే విషయంపై స్పందిస్తూ ఇది అధికారిక పాస్‌పోర్టు కాదని, ఇక దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదని పాక్ విదేశాంగశాఖ గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. అయితే రాణా గతంలో పాకిస్థాన్ సైన్యం వైద్య విభాగంలో పనిచేశాడు. 1990లో గుట్టుచప్పుడు కాకుండా కెనడాకు తరలివెళ్లాడు. అక్కడ సొంతంగా కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేసుకున్నాడు. తరువాత అమెరికాలోని చికాగోకు వెళ్లి తమ కార్యకలాపాలు సాగించారని నిర్ధారణ అయింది. వీసా కన్సల్టెన్సీ సంస్థ ద్వారానే రాణా అప్పట్లో కీలక ఉగ్రవాది రాణా భారత్‌లో ఉగ్రదాడులు నిర్వహించుకునేందుకు వెన్నుదన్నుగా నిలిచాడు. భారత్‌లో పలు చోట్ల తమ దాడులకు రాణా మారువేషాలలో భారత్‌లో పర్యటించారు. ఉత్తరప్రదేశ్‌లోని హపూర్, ఆగ్రా, ఢిల్లీ, కొచ్చి , అహ్మదాబాద్, ముంబైలలో పర్యటించి దాడికి అనువైన కేంద్రంగా వాణిజ్య రాజధాని ముంబైని ఎంచుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి.

భార్య సమ్రాజ్ రాణా అక్తర్‌తో కలిసి 2008లోనే ఆయన భారత్‌లో పర్యటించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలోనే అతి తెలివిగా తన దాడులకు వ్యూహరచన చేసుకున్నాడు. ఈ పనిలో ఆయనకు పాకిస్థాన్ తోడ్పాటు అందించింది. ఇక రాణా విచారణ ఎక్కడ జరుగుతుందనేది స్పష్టం కాలేదు.

ఎన్ఐఎ కోర్టు పరిధిలోనే జరుగుతుందని భావించారు. కానీ ప్రత్యేక సెల్ ఏర్పాటు కానుందనే వార్తలు వెలువడ్డాయి. రాణా సంబంధిత పాస్‌పోర్టులు ఇతర కీలక పత్రాల సమగ్ర పరిశీలన జరుగుతుంది. ఇక విచారణ తరువాత ప్రత్యేకించి పాకిస్తాన్ నుంచి అందిన సాయం విషయంపై ఆరా తీస్తారు.

రాణా పాకిస్థాన్‌లోని పంజాబ్‌లోని చిచావత్నిలో 1961 జనవరిలో జన్మించారు, వృత్తిరీత్యా వైద్యుడు. కెనడా పౌరసత్వం కూడా పొందాడు. తరువాత ఎక్కువగా చికాగోలో నివసించేవాడు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్ : రేవంత్ రెడ్డి

తెలంగాణలో క్రియేట్ చేసినట్ట సీఎం తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని సీఎం గుర్తు చేశారు.

**తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్..**

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సీఎం అన్నారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అన్నారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని చెప్పారు. ఈ రోజు యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.

**ప్రీ స్కూల్ విధానం అమలు..**

ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి ప్రీస్కూల్ విధానా న్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

**సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్..**

సైనిక్ స్కూల్ కు దీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దుతామని సీఎం అన్నారు. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అన్నారు.

సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలన్నారు.

ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైందన్నారు.

# సాధికార కమిటీకి సర్కార్ నివేదిక

**హైదరాబాద్/గచ్చిబౌలి :** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సా ధికారిక కమిటీ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం లో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరపున కమిటీసభ్యులతో దాదాపు 3 గంటలపాటు చర్చించారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది.ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకున్న అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి వివరాలు సేకరించింది. తాజ్‌కృష్ణ హెూటల్‌లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. అలాగే బిజెపి ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు కూడా ఈ కమిటీని కలిసి తమ నివేదకను అందించారు. హెచ్‌సీయూ పాలకవర్గం భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీజీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందచేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించను న్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అధ్యయనం చేసి ఆ కమిటీ సుప్రీంకోర్టుకు నివేదిక అందచేయనుంది.

**కంచ గచ్చిబౌలి భూములలో పర్యటన**

కంచ గచ్చిబౌలి భూములను గురువారం సాధికార కమిటీ పరిశీలించింది. కమిటీ చైర్మన్ సిద్ధాంత్ దాస్‌తో సహ ముగ్గురు ప్రతినిధులతో కూడిన బృందం ఉదయం 10 గంటల నుండి కంచ గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితులను ఆరాతీశారు. మాదాపూర్ డిసిపి వినీత్ బృందంతో పాటుగా బందోబస్తు నిర్వహించారు. అనంతరం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి కూడా అక్కడకి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, అటవిశాఖ అధికారులు, సిబ్బంది బృందంతో పాటు యూనివర్సిటీ భూముల వివరాలను అందించారు. అక్కడే ఉన్న విద్యార్థులు ఎంపవర్ బృందంతో మాట్లాడే ప్రయత్నం చేసిన అధికారులు వారిని అడ్డుకున్నారు.

హెచ్‌సియూ విద్యార్థులలో కొంతమందిని జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో కలిసే అవకాశం కల్పించడంతో ఐదుగురు విద్యార్థి సంఘాల నాయకులు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు వర్సిటీ భూములపై జరుగుతున్న వివాదం, విద్యార్థులు, ప్రతిపక్షాలు చేస్తున్న అభ్యంతరాలతోపాటు మరింత లోతుగా అధ్యయనం చేసి పూర్తి సమాచారాన్ని సేకరించి నివేదికను అందించేందుకు ఎంపవర్ కమిటీ సిద్ధమైంది.

# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు.

**సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా**

రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని, దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు.

ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తి అవుతుం డడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆ రోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతా యని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చన్నారు.

నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ బుకింగ్ వల్ల కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందని మంత్రి పేర్కొన్నారు.

**స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉంది**

**గట్టు శ్రీనివాస్, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వ్యక్తి**

స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉందని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన గట్టు శ్రీనివాస్ (మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్) పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఆస్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్నానని ఆయన తెలిపారు.

ఈ నూతన విధానం ద్వారా క్రయ, విక్రయదారులకు చాలా సౌకర్యంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని నిర్ణీత సమయానికి వెళ్లాలని, మొదటిరోజే కేవలం 20 నుంచి 30 నిమిషాల వ్యవధిలో ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆయన తెలిపారు. తామే రిజిస్ట్రేషన్ మాడ్యూల్లో డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేశామని అన్నీ ఆన్‌లైన్‌లో జరిగినందున ఎక్కడా ఇబ్బంది పడలేదని, తమకు సమయం ఆదా అయిందని, ఎక్కడా అసౌకర్యం లేదని, రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది చాలా సేవాభావంతో సహకరించారని ఆయన తెలిపారు. ఈ కొత్త స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుందని, అధికారులపై ఒత్తిడి కనిపించలేదని, ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా సులభంగా సాగిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

**కొత్త విధానం బాగుంది**

**ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)**

కొత్త విధానం బాగుందని ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)కు వచ్చిన వ్యక్తి కితాబునిచ్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తొలిరోజున కొంత సమయం తీసుకున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా సాగిందని ఆయన తెలిపారు. గురువారం తన ఫ్లాట్‌ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించానని, మొత్తం ప్రక్రియ చాలా వెసులుబాటుగా, సమయం ఆదా చేసేవిధంగా ఉందని ఆయన ప్రశంసించారు.

తనను నిర్దిష్ట సమయానికి పిలిచిన ప్పటికీ కొన్ని డాక్యుమెంట్ల సమర్పణ సక్రమంగా లేకపోవడంతో సుమారు గంటకుపైగా ఆలస్యం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయంలో రిజిస్ట్రార్ కార్యాలయం తరపున ఎటువంటి జాప్యం లేదన్నారు. క్రయ, విక్రయదారులు పూర్తి అవగాహన పెంచుకుంటే కేవలం అరగంటలోగానే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యాలయంలో ఎటువంటి అవినీతి, రద్దీ లేకుండా సాగిన ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలని ఆయన సూచించారు. దీనివలన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయ న్నారు. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది నుంచి సహకారం, మార్గదర్శకత్వం లభించాయని ఆయన తెలిపారు. అందువలన తాము ఎక్కడా ఇబ్బంది పడలేదని ఘనశ్యామ్ పటేల్ చెప్పారు.

**అప్పుడు 3 గంటలు ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్**

సి.స్వాతి, (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు) వచ్చిన మహిళ

గతంలో 3 గంటలు పడితే ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని సి.స్వాతి (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు)కు వచ్చిన మహిళ పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో మార్టిగేజ్ ( తనఖా) రిజిస్ట్రేషన్ చాలా సులువుగా సాగిందన్నారు.

ఆస్తి మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చామని 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకొని బయటకు వచ్చామని ఆమె తెలిపారు. మూడు నెలల క్రితం ఇదే ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు వస్తే సుమారుగా 2 నుంచి 3 గంటల సమయం పట్టిందని ఆమె తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ తో సమయం ఆదా అవుతుందని అనుకున్న సమయానికి పనిపూర్తి అయ్యిందని ఆమె పేర్కొన్నారు.

## పిడుగు పాటుకు ఒక విద్యార్థి మృతి మరో విద్యార్థి గాయాలు





పిడుగుపాడు గుర్రై అక్కడికక్కడే చనిపోయిన సంతోష్ కుమార్

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** పిడుగుపాటుకు ఒక విద్యార్థి మృతి చెందిన ఘటన సదాశివపేట లోని సిద్ధాపూర్ లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఐటిఐ కళాశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా వర్షం పడుతుండడంతో వెంటనే అక్కడ సిద్ధాపూర్ పక్కన ఉన్నటువంటి చెరువు కట్ట పైన ఉన్న వేపచెట్టు కిందికి వెళ్లగా సడనుగా పిడుగు పడడంతో అక్కడ ఉన్న జె. సంతోష్ కుమార్ మరియు జే అన్వేష్ పిడుగుపాటుకు గురయ్యారు. ఇంకో విద్యార్థి కార్తీక్ పక్కన ఉన్న చెట్టు కింద ఉండడంతో అతనికి ఏమి కాలేదు అందులో వెంటనే సంతోష్ పిడుగుపాటుకు గుర్రై అక్కడికక్కడే మృతిచెందగా ఈ ఘటనలో పక్కనే ఉన్న అతను తమ్ముడు జె. అన్వేష్ కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంతోష్ కి అంబులెన్స్ సిబ్బంది సిపిఆర్ కూడా చేసిన ప్రాణాలు బతికించలేకపోయారు. ఈ సంఘటన జరిగిన వెంటనే కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన అంబులెన్స్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వారిద్దరిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా సంతోష అప్పటికే మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. జే అన్వేష్ తీవ్ర గాయాలు అవడంతో అతన్ని ఐసియులో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు జాయిన్ చేశారు. జే సంతోష్ కుమార్ మృతిచెందరంతో గంగారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం..

## బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు: కెటిఆర్

సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు..కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా..? అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా..? అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని దుయ్యబట్టారు.

**బోడ బాజీ అమ్మకి నా వందనం : కెటిఆర్ బావోద్వేగం**

ఓ గిరిజన వృద్ధురాలు.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకోవడం పట్ల కెటిఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. తనకు వచ్చిన రూ. 2 వేల పెన్షన్‌లో నుంచి రూ. వెయ్యి తన పెద్ద కొడుకు కెసిఆర్‌కు ఇవ్వాలని మాజీ ఎంపీ మాలోత్ కవితకు అందజేశారని చేశారని..ఇంత ఆప్యాయత, ప్రేమ తెలంగాణల కేవలం కెసిఆర్‌కే సొంతం అని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. కెసిఆర్ ఒక రాజకీయ నాయకుడు కాదు%ఔ%ఎంతో మందికి పెద్ద కొడుకు అని, తమ పార్టీని నడిపించే నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని ధారపోసిన దార్శనీకుడు అని వ్యాఖ్యానించారు. ఎన్ని ఢిల్లీ పార్టీలు ఉన్నా తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ అని చెప్పారు. మాది పేగు బంధం బోడ బాజీ అమ్మకి నా వందనం అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## అణు ఒప్పందంపై ఇరాన్ అంగీకరించకపోతే.. సైనికచర్య తప్పదు: ట్రంప్

అణు కార్యక్రమంపై చర్చలలో పాల్గొని ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో విఫలమైతే ఇరాన్ పై కచ్చితంగా సైనిక చర్య జరిగి తీరుతుందని అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇక ఎక్కువ సమయంలేదని ఆయన ఇరాన్ కు మరో సారి సూచించారు.ఇరాన్ పై సైనిక చర్యకు దిగే అవకాశాలను ప్రశ్నించగా, అవసరమైతే కచ్చితంగా సైన్యం రంగంలోకి దిగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. అవసరమైతే సైనిక చర్యకు సైన్యం సర్వ సన్నద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ కూడా స్పష్టంగా దీనిలో పాల్గొంటుంది అని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామ గ్రామానికి విత్తనం

ప్రారంభించనున్నట్లు తెలిపారు. గు రువారం సచివాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ ఫెసర్ అల్దాస్ జానయ్య, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి తదితరులతో మంత్రి సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం అనే కా ర్యక్రమానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని, జూన్ మొదటి వారంలో సిఎం రేవంత్ రెడ్డి చేతు ల మీదుగా జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో సుమారు 40వేల మంది రైతులకు 2,500 నుండి 3,000 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి వివరించారు. గత కొన్నేండ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాల యం శాస్త్రవేత్తలు అనేక రకాల కొత్త వంగడాలను అభివృద్ది పరిచారని, వాటిలో ప్రాముఖ్యం పొంది న విత్తనాలను రైతాంగానికి అందించడం ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలను వారి స్థాయిలోనే ఉత్పత్తి చేసుకొనే విధంగా ప్రోత్సహించవచ్చునని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసి, అన్ని రకాల నాణ్యతా పరీక్షలు నిర్వహించిన విత్తనాన్ని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12వేల గ్రామాలలోని ప్రతి గ్రామం నుంచి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథక కింద పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పథకంలో సుమారు మూడు వేల క్వింటాళ్ళ వరకు వరి, కంది, పెసర, మినుము, జొన్న వంటి ఐదు ప్రధాన పంటల విత్తనాన్ని దాదాపు నలబై వేల మంది రైతులకు అందజేస్తామని మంత్రి తుమ్మల వెల్లడిం చారు. ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనం పొందిన రైతులు తిరిగి ఆయా పంటలలో పండిన విత్తన పంటను ఆయా గ్రామాలలో తమతోటి రైతాంగానికి తక్కువ ధరకు అందజేయటం ద్వారా వచ్చే మూడేండ్లలో గ్రామంలోని రైతులందరికి నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతాంగం నకిలీ విత్తనాల మోసాల బారినుంచి రక్షించబడడమే కాకుండా నాణ్యమైన విత్తనం ద్వారా దిగుబడి అదనంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు. దీంతో పాటు రైతు నికరాదాయం కూడా పెరుగుతుందని మంత్రి తుమ్మల వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, విత్తన డైరెక్టర్ డాక్టర్ నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేండ్ల కుమార్తెను చంపి.. తాను ఆత్మహత్య చేసుకున్న తల్లి



సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. మూడేండ్ల కూతురిని చంపిన ఓ మహిళ, అనంతరం తాను ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లాలోని జూలపల్లి మండలం కేంద్రానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి ఎల్ఐసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. నాలుగేండ్ల క్రితం కరీంనగర్ జిల్లా వెధిర గ్రామానికి చెందిన సాహితీతో వివాహం జరిగింది. వారికి మూడేండ్ల కూతురు ఉన్నది. ప్రస్తుతం పెద్దపల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేణుగోపాల్ రెడ్డి, లోక సాహితి రెడ్డి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో బుధవారం వేణుగోపాల్ జగిత్యాలలోని తమ సమీప బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. దీంతో రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో సాహితి తన కూతురు రితన్యకు ఉరివేసి చంపేసింది. ఆ తర్వాత తాను కూడా ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.
గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కాగా, సాహితి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే గత కొంతకాలంగా ఆమె మానసిక బాగాలేనట్లు తెలుస్తున్నది.

## ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.1.6 లక్షలు చెల్లించాల్సిందే..

## పోలీస్ స్కూల్‌లో ఫీజుల మోత

- అడ్మిషన్ ఫీజు రూ.2వేల నుంచి రూ.20 వేలు
- ట్యూషన్ ఫీజు రూ.లక్ష నుంచి రూ.1.60 లక్షలు
- నేడు సీఎం చేతుల మీదుగా స్కూల్ ప్రారంభం




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్తున్న 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'లో ఫీజుల మోత మోగిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ప్రభుత్వం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యాబోధనతో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించాలని మొదట నిర్ణయించింది. మొత్తం 200 సీట్లలో 100 సీట్లు పోలీసు సిబ్బంది పిల్లలకు మిగతా 100 సీట్లు సాధారణ పౌరుల పిల్లలకు కేటాయించారు. పోలీసు కోటాలో అమరవీరుల కుటుంబాలు, హోంగార్డు నుంచి ఎస్పీ స్థాయి అధికారుల పిల్లలు చదువుకునే అవకాశం కల్పించారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ గురువారం ప్రారంభం కానున్నది. అధిక ఫీజులతో తగ్గిన అడ్మిషన్లు
ఫీజులు అధికంగా ఉండటంతో అటు పోలీసు కుటుంబాలు, అమరవీరుల కుటుంబాలు, సాధారణ పౌరులు అడ్మిషన్లకు వెనుకాడినట్టు తెలిసింది. మార్చి 21న లక్కీడ్రా తీశారు. అమరవీరుల కుటుంబాలు మినహా 2,3,4 క్యాటగిరీల్లో ఒక్కో క్లాస్‌కు 20 మందిని చొప్పున సెలెక్ట్ చేయాల్సి ఉండగా అన్ని క్లాసులకు కలిపి మొత్తం 45 మంది విద్యార్థులనే ఎంపిక చేసినట్లు తెలిసింది. వీరితోనే ఈ విద్యా సంవత్సరం కొనసాగిస్తారా? మరొసారి స్పాట్ అడ్మిషన్లకు పిలుస్తారా? అనేది తెలియాలి. కాగా, అమరవీరుల కుటుంబాలకు రూ.2వేల అడ్మిషన్ ఫీజు ఉండగా ఎస్పీ స్థాయి అధికారి పిల్లలకు రూ.20వేలు, మిగతా వారికి రూ.10వేల వరకు ఉంది. ట్యూషన్, ఇతర ఫీజులు అన్నీ కలిపి రూ.లక్ష నుంచి రూ.1.6లక్షలవరకు ఉండటంతో తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స్కూల్ లో ఫీజుల కోసం ఇంత దారుణంగా దోపిడీ చేయడం సమంజసం కాదని హైదరాబాద్ సూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వెంకట్ సాయినాథ్ అంటున్నారు. కేంద్రీయ, నవోదయ స్కూళ్లలో కూడా ఇంత ఫీజులులేవని వాపోతున్నారు.

## 17న జేఈఈ మెయిన్ ఫలితాలు



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : జేఈఈ మెయిన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకానున్నాయి. సెషన్-2 పేపర్-1(బీఈ, బీటెక్) పరీక్షలు మంగళవారంతో ముగియగా, పేపర్-2(బీఆర్క్, బీ ప్లానింగ్) పరీక్ష బుధవారంతో ముగిసింది. మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరిలో విడుదల కాగా, రెండో సెషన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకానున్నాయి. అదే రోజు నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష జరగనుండగా, 2.5లక్షల మంది అడ్వాన్స్‌డ్‌కు హాజరయ్యే అవకాశం కల్పిస్తారు.

# ఆకస్మాత్తుగా మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన కొండాపూర్ తహసిల్దార్ బి. అశోక్




**సత్యమేవ జయతే- కొండాపూర్** కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి మీ సేవ కేంద్రాన్ని కొండాపూర్ మండల తాసిల్దార్ బి అశోక్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుడు షేక్ మన్సుల్ గారికి పలు సూచనలు చేశారు సూచనలు భాగంగా
1. తహశిల్దార్ కార్యాలయానికి దరఖాస్తులు పంపేటప్పుడు రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు.

2. తహసిల్దార్ కార్యాలయానికి అప్‌లోడ్ చేసేటప్పుడు ప్రతి పత్రాన్ని స్కాన్ చేసి పంపాలని ఆదేశించారు.

2. వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, ముఖ్యంగా జనన మరణ ఆలస్య రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు మొదలైన వాటి కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు అవసరమైన పత్రాలను తీసుకురావడానికి దరఖాస్తుదారులు సౌలభ్యం కోసం బ్యానర్‌ను ప్రదర్శించాలని సూచించారు.

# ఆ కాలేజీలపై చర్యలు తీసుకోండి.. ఇంటర్ బోర్డు సెక్రటరీకి గెల్లు శ్రీనివాస్ వినతి




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు అతిక్రమిస్తూ తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు సెక్రటరీని కలిసి వినతిపత్రం ందజేశారు.
అనంతరం గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ కాలేజీలకు కొమ్ము కాస్తూ పేద వర్గాల విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇంటర్ కాలేజీలను కాంగ్రెస్ సర్కార్ నిర్వీర్యం చేస్తూ ఉత్తరాది కాలేజీలకు తొత్తుగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేట్ కాలేజీలు వేసవిలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్ కోర్స్ ఫీజును మించి ఇంటర్ విద్యకు లక్షలకు లక్షల రూపాయలను ఫీజుల పేరిట గుంజుతూ విద్యార్థుల రక్తం తాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్పొరేట్ కళాశాలల దోపిడీని ఆరికట్టి ఆయా కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్‌వీ పక్షాన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, కడారి స్వామి యాదవ్, పాండు గౌడ్, జంగయ్య, చటారి దశరథ్, కాటం శివ, అశ్వంత్ కుమార్, రాజ్ కుమార్, విశాల్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, రాహుల్, రెహమత్, ప్రశాంత్, కిరణ్, సంపత్, సాయి, ఆఫ్రిద్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.


# అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం.. బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదు..



## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్: ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు.
హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా ద ు య ్ య బ ట ్ట ం ు .
"నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు
16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు
ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదు
ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదు
శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి
శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి
పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు
నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు
కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ?
హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా!
అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# జీబీ లింక్‌పై ఏపీ దూకుడు



## ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌కు రంగంసిద్ధం

- 'జలహారతి' పేరిట ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన ఏపీ

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నది. గోదావరి-బనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు దూకుడుగా ముందుకు సాగుతున్నది. ఆ ప్రాజెక్టు పనుల కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను (ఎస్పీవీని) ఏర్పాటు చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన నిధుల సమీకరణకు 'జలహారతి' పేరిట కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.
జీబీ లింక్ ప్రాజెక్టు ద్వా రా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను కృష్ణా బేసిన్‌కు, అక్కడి నుంచి బనకచర్ల మీదుగా పెన్నా బేసిన్‌కు మళ్లించేందుకు ఏపీ సిద్ధమైంది. రూ.80,112 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. ఆ ప్రాజెక్టుకు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతులివ్వకూడదని సీడబ్ల్యూసీకి, కేంద్ర జల్‌శక్తి శాఖకు ఫిర్యాదు చేయడంతోపాటు ఇటీవల గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశంలోనూ బలంగా వాదనలు వినిపించింది.
ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టును చేపట్టిన ఏపీ.. ఆ పనుల కోసం ఇప్పటికే రూ.1,000 కోట్లు ఖర్చు చేసింది. అయినప్పటికీ ఈ ప్రాజెక్టు కేవలం ప్రణాళికల దశలోనే ఉన్నదని, ఇంకా డీపీఆర్ కూడా సిద్ధం కాలేదని బుకాయిస్తున్న ఏపీ.. మరోవైపు జీబీ లింక్ పనులను వేగంగా పట్టాలెక్కిస్తున్నది. అందులో భాగంగా ఆ ప్రాజెక్టు పనుల కోసం తాజాగా జీబీ జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. కేవలం వరద జలాల కోసమే ఈ ఎస్పీవీని నెలకొల్పిన ఏపీ.. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలను తీసుకునేందుకు ఆ కార్పొరేషన్‌కు అధికారాలను కట్టబెట్టింది.

# నల్లాలకు మోటర్లు బిగిస్తే కనెక్షన్ కట్.. హైదరాబాద్‌వాసులకు జలమండలి వార్నింగ్

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మంచి నీటి నల్లాలకు మోటార్లు బిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జలమండలి నిర్ణయించింది. వేసవిలో లోప్రెషర్‌కు చెక్ పెట్టేందుకు మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్ కార్యాచరణను అమలు చేయనున్నారు. ఈ మేరకు జలమండలి అధికారులు ఏప్రిల్ 15వ తేదీ నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు.
హైదరాబాద్ నగరంలో జలమండలి సరఫరా చేసే తాగునీటి మీదనే ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది వినియోగదారులు నల్లా కనెక్షన్లకు మోటర్లు బిగించడం ఆనవాయితీగా మారిపోయింది. ఒక ఇల్లు అద్దెకు ఇవ్వాలంటే నీటి సరఫరాకు లోప్రెషర్ ఇబ్బందులు లేదు అని చెప్పుకోవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో ఎగువ ప్రాంతాల్లో ఉన్న వారికి ప్రెషర్ తగ్గిపోయి జలమండలి సరఫరా చేసే నీరు ఎటూ చాలని పరిస్థితి నెలకొంది. లోతట్టు ప్రాంతాల్లో కూడా ప్రతి ఇంటి నల్లా కనెక్షన్‌కు మోటర్లు బిగిస్తున్న వినియోగదారులు పొదుపును పాటించకపోవడంతో భారీ ఎత్తున తాగునీరు వృథా అయిపోతుంది. లోప్రెషర్ ఉన్న వారితో పాటు నీటి సరఫరా సమృద్ధిగా ఉన్న వాళ్లు కూడా మోటర్లు బిగించడం, ఆ నీటితోనే వాహనాలు కడగడం, ఇంటి పరిసరాలు శుభ్రం చేయడంతో నీటి దుబారా ఎక్కువైపోయింది. దీంతో నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికోసం ఏప్రిల్ 15వ తేదీ నుంచి జలమండలిలోని ఆఫీసర్ నుంచి లైన్‌మెన్ వరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నారు. ఒక్కో డివిజన్‌లో నీటి సరఫరా జరుగుతున్న సమయంలో సీజీఎం, జీఎం, సెక్షన్ మేనేజర్లు సిబ్బందితో కలిసి కాలనీల్లో తిరిగి మోటార్లు పెడుతున్న వారిని గమనించనున్నారు. ఆ సమయంలో ఎవరైనా నల్లాకు మోటర్ బిగించి కనబడితే రూ.5వేల జరిమానా విధించనున్నారు. అలాగే మోటర్‌ను సీజ్ చేయడంతో పాటు నీటి కనెక్షన్ కట్ చేస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు.

# గోరంత పంపిణీకి కొండంత ప్రచారం

**ఉమ్మడి జిల్లాలో ఫ్లెక్సీల ఖర్చు రూ.5కోట్లకు పైనే**

**- పబ్లిసిటీ యావలో ప్రభుత్వం**

**- రైతుభరోసా, రుణమాఫీ వివరాల ఫ్లెక్సీల ఏర్పాటుకు నిర్ణయం**

**- ఆ డబ్బులు అర్హులకు ఇస్తే కొందరికైనా లబ్ధి చేకూరుతుందంటున్న రైతులు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ అలివికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆచరణను మరిచి ప్రచార ఆర్భాటంపై దృష్టి పెడుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచార యావతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేస్తుండడంపై జనం మండిపడుతున్నారు. 30 శాతం కూడా పూర్తి చేయని రైతుభరోసా, నలభై శాతం కూడా కాని రుణమాఫీ పథకాల అమలు ప్రచారం కోసం ప్రభుత్వం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు రూ.5 కోట్లకుపైగా ఖర్చు చేస్తుండడం విడ్డూరం. ఈ రెండు పథకాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు గ్రామగ్రామాన లబ్ధిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటుచేసేందుకు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేసింది.
బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు ప్రజలకు ఏది అవసరమో అది అందించారు. ఏ ఒక్కరూ అడగకుండానే అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేశారు. ఆరు గ్యారెంటీలు, అనేక హామీలతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది. కేసీఆర్ సర్కారులో ప్రజలకు అందిన పథకాలను సైతం కొనసాగించని దుస్థితి.
పలు పథకాలను గొప్పగా ప్రారంభించి మధ్యలోనే మంగళం పాడుతున్నది. పైగా, అరకొరగా అమలు చేసిన పథకాలను ఏదో గొప్పగా చేసినట్లు ప్రచారం చేసుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో దాదాపు ఐదు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. రైతుభరోసా, రుణమాఫీ అందని రైతులు ఉమ్మడి జిల్లాలో లక్షల్లో ఉన్నారు. కానీ, ఇప్పటికే ఇచ్చిన కొద్దిమంది లబ్ధిదారుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలను గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
సూర్యాపేట జిల్లాలో 481, నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయితీలు ఉండగా, మొత్తం 1771 పంచాయతీల్లో 6ఐ4 సైజులో ఫ్లెక్సీల ఏర్పాటు చేయనున్నారు. ఫ్లెక్సీలో పట్టే పేర్లను బట్టి ఎన్ని అవసరపడతాయో అన్నింటిని మూడు చోట్ల ఏర్పాటు చేస్తారు. ఇలా సూర్యాపేటలో 52 వేలు, నల్లగొండ జిల్లాలో 61,089, యాదాద్రి భువనగిరి జిల్లాలో 39వేలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు.
ఒక్కో ఫ్లెక్సీకి రూ.300 నుంచి 350 రూపాయల ఖర్చు అవుతుందనే అంచనాలతో ఇప్పటికే మూడు జిల్లాల్లో కలిపి దాదాపు రూ.5కోట్లతో ఎస్టిమేషన్లు పూర్తి చేసి టెండర్లు పిలిచినట్లు సమాచారం. కాగా, అంతంతమాత్రంగా అమలు చేసిన రైతుభరోసా, రుణమాఫీపై ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం అంటే ప్రజా ధనం వృధా చేయడం తప్ప మరోటి కాదని రైతులు మండిపడుతున్నారు. అందుకయ్యే ఖర్చుతో కొద్దిమంది రైతులకైనా లబ్ధి చేకూర్చవచ్చనే చెప్తున్నారు.
కాంగ్రెస్‌తో రైతులకు ఒరిగిందేమీ లేదు
కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, నాయకుల ప్రచార ఆర్భాటం తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదు. రైతు భరోసా రైతులకు అందనేలేదు. ఇప్పటి వరకూ ఏ ఊళ్లోనూ రుణమాఫీ పూర్తిగా జరుగలేదు. చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా అందడం లేదు. కేవలం వానకాలానికి సంబంధించి, అదీ కొద్దిమందికే రైతు భరోసా ఇచ్చారు. యాసంగి సంబంధించి పెట్టుబడి సాయం ఊసేలేదు. పంట చేతికి వచ్చినా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో మద్దతు ధర కంటే తక్కువ మిల్లులకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తున్నది. ఇవన్నీ పట్టించుకోవడం మాని అరకొర పనులకు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉంది.

# ధాన్యం.. అమ్మలేక దైన్యం.. రేవంత్ సర్కారు తీరుతో రైతుల గోసగోస



| | |
|---|---|
| ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న కొనుగోలు కేంద్రాలు | 8,200 |
| ఇప్పటివరకు ఏర్పాటుచేసిన కేంద్రాలు | 1,272 |
| కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని జిల్లాలు | 21 |
| కొనుగోళ్లు కొనసాగుతున్న జిల్లాలు | 3 |
| ఒక్క గింజ కూడా కొనుగోలు చేయని జిల్లాలు | 29 |
| యాసంగి ధాన్యం కొనుగోలు లక్ష్యం | 70 లక్షల టన్నులు |
| ఇప్పటివరకు కొనుగోలు చేసింది | 68 వేల టన్నులు |

**వడ్ల కొనుగోళ్లపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం**

**- 29 జిల్లాల్లో ఒక్క గింజా కొనని వైనం**

**- 21 జిల్లాల్లో ఒక్క సెంటర్ ఓపెన్ చేయలే**

**- కోతలు ఊపందుకున్నా కేంద్రాలు కరువు**

**- 8200 కేంద్రాల్లో ప్రారంభించినవి 1272**

**- 3 జిల్లాల్లోనే తూతూమంత్రంగా ప్రారంభం**

- ధాన్యం ఆరబోసి.. రైతుల పడిగాపులు
సత్యమేవ జయతే - యాసంగి
యాసంగి : యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. ఇప్పటివరకు 21 జిల్లాల్లో ఒక్కటంటే ఒక్క కేంద్రం కూడా ప్రారంభించలేదు. 29 జిల్లాల్లో ఒక్క వడ్ల గింజ కూడా కొనుగోలు చేయలేదు. 20 రోజుల క్రితమే కొనుగోళ్లు ప్రారంభించినట్టు ప్రకటించిన సివిల్‌సప్లయ్ సంస్థ.. ఇప్పటివరకు మూడంటే మూడు జిల్లాల్లోనే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసింది. ఈ నెల 7వ తేదీ వరకు 68 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో నిజామాబాద్ జిల్లా నుంచి 60,982 టన్నులు, నల్లగొండ నుంచి 4,212 టన్నులు, కామారెడ్డి జిల్లా నుంచి 3 వేల టన్నులు కొనుగోలు చేసింది. మరో ఎనిమిది జిల్లాల్లో కొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఆయా జిల్లాల్లో ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ యాసంగిలో 8,200 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్టు సివిల్‌సప్లయ్ సంస్థ గొప్పగా ప్రకటించింది. కానీ, ఈ నెల 7వ తేదీ వరకు 11 జిల్లాల్లో 1,272 కేంద్రాలు మాత్రమే ప్రారంభించింది. అంటే లక్ష్యంలో ఇవి 15 శాతమే. ఈ విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో రైతులు పడిగాపులు
s ా స ˇ ు _ స ా ు ం ˇ ు .
కావాలనే కొనడం లేదా?
ధాన్యం కొనుగోళ్ల విషయంలో సర్కారు పెద్దలు, సివిల్‌సప్లయ్ అధికారుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ధాన్యం కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఈ సీజన్‌లో 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకోసం రూ.16 వేల కోట్లకుపైగా నిధులు అవసరం. దీంతోపాటు కనీసంగా 25 లక్షల టన్నుల సన్నధాన్యం కొనుగోలు చేస్తే బోనస్ రూపంలో మరో రూ.1,200 కోట్లకు పైగా అవసరమని అంచనా. ఇంత మొత్తం వెచ్చించడం ఇష్టంలేకనే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో జాప్యం చేస్తున్నదనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి, మార్చి రెండో వారం నుంచి వరి కోతలు మొదలవుతాయని అధికారులకు తెలుసు. దీంతో మార్చి 20 నుంచే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్టు సివిల్‌సప్లయ్ డైరెక్టర్ వీఎస్ఎన్వీ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులిచ్చి 21 రోజులైనా, ఇంకా 21 జిల్లాల్లో అసలు కొనుగోలు కేంద్రాలే ప్రారంభించకపోవడం, 29 జిల్లాల్లో ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మార్చి 20న ఉత్తర్వులు జారీ చేసిన సివిల్ సైప్లె సంస్థ.. ఇన్ని రోజులు ఎందుకు ధాన్యం కొనుగోలు చేయలేదు? ఎందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.
పొంచి ఉన్న వాన గండం!
ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అడపా దడపా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు, నాలుగు రోజులపాటు వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట ఎక్కడ వానపాలై పోతుందోనని ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని సర్కారు వెంటనే కొనుగోలు చేసి ఉంటే, రైతులకు ఈ టెన్షన్ ఉండేది కాదు. వర్షాలు పడితే, తడవకుండా ధాన్యాన్ని కాపాడుకొనేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు. రైతులకు ప్రతి సంవత్సరం ఇచ్చే టార్పాలీన్లను సైతం ఈ సీజన్‌లో సరఫరా చేయలేదు. ఇప్పటివరకు వీటి కొనుగోలుకు టెండర్లే పిలవలేదు. రైతులకు ఉపయోపగడే పాడీ క్లీనర్లు, ఇతర పరికరాలను సైతం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయలేదు.
కేంద్రాల్లో రైతుల పడిగాపులు
కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం రైతులు గోస పడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే ఆశతో రైతులంతా తమ ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలకు తీసుకొస్తున్నారు. కానీ, సర్కారు మాత్రం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. అక్కడక్కడ ప్రారంభించిన కేంద్రాల్లోనూ కొనుగోళ్లు మొదలు పెట్టలేదు. దీంతో రైతులు ఆయా కేంద్రాల వద్ద రోజుల తరబడి ధాన్యం బస్తాలతో పడిగాపులు కాస్తున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రేయింబవళ్లు ధాన్యాన్ని కాపాడుకొనేందుకు నానా తంటాలు పడుతున్నారు. అయినప్పటికీ, అధికారులు వచ్చి కాంటా పెట్టడం లేదు.
తేమ, తాలు పేరుతో బస్తాకు 2 కిలోల కోత
సర్కారు నిర్లక్ష్యంతో ఇప్పటికే గోస పడుతున్న రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఐకేపీ నిర్వాహకులు, మిల్లర్ల తీరుతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ధాన్యం తూకంలో అడ్డగోలు కోతలు పెడుతున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. తేమ, తాలు నెపంతో ఒక్కో బస్తాకు 2 నుంచి 3 కిలోలు కోత పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి, ఒక బస్తాకు 40 కేజీలు మాత్రమే తూకం వేయాలి. కానీ, ఐకేపీ నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మకై ఒక్కో బస్తాకు 42-43 కిలోలు తూకం వేస్తూ, షీట్‌లో మాత్రం 40 కిలోలకే లెక్క చూపుతున్నారని రైతులు చెప్తున్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా కోటగిరి, గోన్‌గొప్ప గ్రామాల్లో తేమ పేరుతో తరుగు తీస్తున్నారని రైతులు ధర్నాకు దిగారు.
వ్యాపారుల దోపిడీ.. రైతన్నకు టోకరా
ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు, మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు నష్టం చేస్తున్నారు. ధాన్యం మద్దతు ధర రూ.2,320తోపాటు బోనస్ రూ.500 కలిపి రైతులకు రూ.2,820 దక్కాలి. కానీ, మొన్నటివరకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.2,400 వరకు చెల్లించిన మిల్లర్లు ఇప్పుడు రూ.2,200 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే.. 'మా ధర ఇంతే.. ఇష్టముంటే అమ్ము.. లేకుంటే లేదు' అని తెగేసి చెప్తున్నారు. పోనీ, వ్యాపారుల వద్దకు వెళ్లకుండా, సర్కారుకే అమ్ముకుందామంటే.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదు. ఒకవేళ తెరిసినా నానా రకాల కొర్రీలతో రోజుల తరబడి తిప్పుకొంటున్నారు. సర్కారు పెట్టే కొర్రీలు, ఇబ్బందులు భరించలేక రైతులు వ్యాపారులకే నష్టానికి అమ్ముకుంటున్నారు.

## భూమ్ రాంగ్..!!

**రివర్స్ గేర్‌లోకి కేబీఆర్ పార్కు ప్రాజెక్టులు**


**- రూ.1090 కోట్లతో కేబీఆర్ పార్కు చుట్టూ వంతెనలు, అండర్‌పాస్‌లు**

**- భూసేకరణలో వెంటాడుతున్న అడ్డంకులు**

**- ఆస్తుల సేకరణపై స్పష్టత లేకుండానే ఆగమేఘాల మీద టెండర్లు**

**- 12 రోజులు దాటినా.. సమావేశం కానీ టెండర్ కమిటీ**

**- విమర్శల పాలవుతున్న అధికారుల పనితీరు**



భూమ్ రాంగ్..!!
సత్యమేవ జయతే - హైదరాబాద్ స్థల సేకరణలో అడ్డంకులు తలెత్తడం%ఔ%కొందరు భూ సేకరణకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించడంతో భూ సేకరణ ప్రక్రియ సాగలేదు. ప్రాజెక్టు పురోగతిలో ఉందని న్యాయస్థానంలో చెప్పుకొనే ప్రయత్నంలో భూసేకరణపై స్పష్టత లేకుండానే పనులకు సంబంధించి అధికారులు ఇటీవల టెండర్లను సైతం పిలిచారు. ప్రముఖ కంపెనీలు మెగా, కేఎన్ఆర్, ఎంవీఆర్‌లు పాల్గొన్నాయి. టెండర్ కమిటీ అర్హత కలిగిన కంపెనీకి పనులు అప్పగించాల్సిన తరుణంలో టెండర్ ప్రక్రియను పూర్తి చేసే సాహసం చేయడం లేదు.
టెండర్ కమిటీ కాలాయాపన
కేబీఆర్ పార్కు చుట్టూ సినీ, రాజకీయ ప్రముఖులు చాలా మంది ఉన్నారు. వీరిలో ప్రధానంగా అధికార పార్టీ మాజీ మంత్రి జానారెడ్డి, సినీ హీరో బాలకృష్ణ, మరో సినీ హీరో అల్లు అర్జున్ మామ కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి , ఇతర పారిశ్రామిక, వ్యాపారవేత్తలు ఉన్నారు. ఖరీదైన స్థలాలు కావడంతో చాలా మంది స్థలాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఇందులో ఇప్పటికే కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించారు. వాస్తవంగా ప్రాజెక్టు పనులు చేపట్టాలంటే ముందుగా భూ సేకరణ అత్యంత కీలకం. భూ సేకరణపై స్పష్టత వచ్చాకే పనులకు సంబంధించి ప్రక్రియ ప్రారంభించాలి. కానీ ఇక్కడ భూసేకరణ అడ్డంకులను తొలగించకముందే టెండర్లు పిలిచి %ఔ%.అంతేస్థాయిలో టెండర్ కమిటీ కాలాయాపన చేస్తుండడం ప్రత్యేక చర్చకు దారి తీసింది. పురపాలక డిప్యూటీ సెక్రటరీ, పబ్లిక్ హెల్త్ విభాగం ఈఎన్సీ, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్, జలమండలి డైరెక్టర్, ఫైనాన్స్ విభాగం సీనియర్ అధికారులతో కూడిన కమిటీ సమావేశంలో ఏజెన్సీ ఫైనల్ చేయాల్సి ఉంది. తర్వాత ఫైనాన్షియల్ బిడ్‌ను సైతం తెరిచి ఏజెన్సీ ఖరారు చేయాల్సి ఉంటుంది. కానీ టెక్నికల్ బిడ్లు తెరిచి 12 రోజులు కావొస్తున్న కమిటీ సమావేశం నిర్వహించకపోవడంతో ప్రాజెక్టు పనులు ప్రశ్నార్థకంగా మారింది.
సవాల్‌గా మారిన భూ సేకరణ
దాదాపు రూ. 741 కోట్ల వరకు భూసేకరణకు ఖర్చు అవుతుందని, 56,621.30 చదరపు గజాల విస్తీర్ణం ఉన్నట్లు అంచనా వేశారు. విరంచీ దవాఖాన నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు జంక్షన్ వరకు 6.50 కి.మీ పొడవు 100 ఫీట్ల నుంచి 120 ఫీట్ల వరకు రోడ్డు విస్తరించాలని నిర్ణయించి.. 81 ఆస్తులను సేకరించాలని భావించారు. కేబీఆర్ పార్కు ఎంట్రన్స్, ముగ్ధ జంక్షన్ పరిధిలో 40, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు జంక్షన్ 47, మహారాజా అగ్రసేన్ జంక్షన్‌లో 34, ఫిలింనగర్‌లో 43, రోడ్డు నంబర్ 45లో 36, క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్‌లో 18 ఆస్తులను సేకరించాల్సి ఉంది. న్యాయస్థానంలో కేసులు పడుతుండడంతో ఆస్తుల సేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడం లేదు.

**రేలంపాడు' రిజర్వాయర్ లీకేజీపై ఇంజనీర్ల బృందం అధ్యయనం**

**ఆయకట్టు రైతులు కొండాపురం గాజుల కృష్ణ రెడ్డి**

**రేలంపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కరకట్ట నుంచి నీటి లీకేజీలపై సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) అధ్యయనం చేశారు.**





గద్వాల, ఏప్రిల్10 (సత్యమేవ జయతి గద్వాల): రేలంపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కరకట్ట నుంచి నీటి లీకేజీలపై సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) అధ్యయనం చేయనున్నది. ఈ నెల 10న ఇంజినీర్ల బృందం రిజర్వా యర్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గాలకు సాగు, తాగునీటికి అందించేందుకు గుడ్డందొడ్డిలో రేలంపాడు రిజర్వాయర్‌ను తొలుత 2.30 టీఎంసీలతో 2011లో నిర్మించారు
రాష్ట్ర ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వాయర్ సామర్థ్యాన్ని 4టీఎంసీలకు పెంచింది. 2019 వరకు పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు నీరునిల్వ చేసి వినియోగించారు. ఆ తర్వాత రిజర్వాయర్ నుంచి లీకేజీ ప్రారంభం కావడంతో డ్యామ్‌సేఫ్టీ అధికారులు సూచనల మేరకు జియోఫిజికల్, టెక్నికల్ పరీక్షలను నిర్వహించారు. సీపేజీని నివారించేందుకు కర్టెన్ గ్రౌడింగ్ చేయాలని నిర్ణయించారు.

అందుకు రూ.150 కోట్లు ఖర్చవుతుందని అంచనావేశారు. ఈ క్రమంలో మరోసారి అధ్యయనం చేయించాలని నిర్ణయించి.. సీడబ్ల్యూ పీఆర్ఎస్‌ను సంప్రదించారు. దీనిలో భాగంగా సీడబ్ల్యూపీఆర్ఎస్ ఇంజినీర్ల బృందం రిజర్వాయర్‌ను సందర్శించారు మట్టి నమూనాను పరిశీలించారు గ్రౌండ్ వాటర్ లెవెల్ గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు కరగట్టను రిజర్వాయర్ ను కలియదిరిగి రిపోర్టును ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు

# హెచ్‌సీయూలో కండ్ల ముందు 400 ఎకరాల అటవీ

- అడవే కాదంటూ చట్టాలను చదవకుండా అడ్డగోలు వాదనలు
- బహిరంగ ప్రదేశాల్లో చెట్లు పెరిగినా అడవే అంటున్న చట్టాలు
- తేల్చి చెబుతున్న సుప్రీం కోర్టు తీర్పులు, అంతర్జాతీయ ఒప్పందాలు

సత్యమేవ జయతే – హైదరాబాద్

చెట్లను నరికేందుకు అటవీ శాఖ అనుమతి, అందుకు దరఖాస్తు తప్పనిసరన్న జీవో 23 రెండు హెక్టార్ల విస్తీర్ణం దాటితే కచ్చితంగా అడవిని ముందస్తు మదింపు చేయాల్సిందే అడవి అంచు నెమలి గుడ్డును తీసుకెళ్లినా నేరమేనంటున్న వన్యప్రాణి రక్షణ చట్టం వర్సిటీలోనే వందల నెమళ్ల ఆవాసాల ధ్వంసం అటవీ, వన్యప్రాణి, వాల్టా చట్టాలను తుంగలో తొక్కిన రేవంత్‌రెడ్డి సర్కారు అడవి కాదంటూ అటవీ శాఖ నివేదికతో తప్పుదోవ పట్టించేందుకు యత్నం భూమి సర్కారుదని దౌర్జన్యంగా బోర్డులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోని 400 ఎకరాల విస్తీర్ణంలోని అడవిని మాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నానా తంటాలు పడుతున్నది. అధికారిక నివేదికల్లో అక్కడ అసలు అడవే లేదని భ్రమింపజేసేందుకు ప్రయత్నిస్తున్నది. కానీ దాచాలన్నా దాగేందుకు అక్కడవో రెండు పిల్ల మొక్కలు లేవు.. వందల ఎకరాల విస్తీర్ణంలో అరుదైన జీవవైవిధ్యంతో వేలాది చెట్లు, వందలాది జంతుజాలాన్ని ఒడిలో పెట్టుకున్న అడవి తల్లి కనిపిస్తున్నది. అయితే అది అడవే కాదంటూ కొందరు మూర□ంగా మాట్లాడుతున్నారు.

రాజకీయ నేతలు వేరు.. కానీ చట్టాలను రూపొందించే ప్రజాప్రతినిధులు! చట్టాలను అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే ఈ వాదన చేయడం ఇప్పుడు జాతీయస్థాయిలో తెలంగాణకు అప్రతిష్ఠను తీసుకువస్తున్నది. అది ప్రైవేటు భూమిగాని.. సర్కారు జాగాగాని%ొ% కనీసం పది హెక్టార్లకు మించిన విస్తీర్ణంలో చెట్లు విస్తరిస్తే అది అడవేనని సుప్రీంకోర్టు గోదావర్మన్ తిరుముల్‌పాడ్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో నిర్వచనం ఇచ్చింది. రెండు హెక్టార్లకు మించిన స్థలంలో చెట్లు ఉంటే వాటిని ముట్టుకోవాలన్నా అటవీ శాఖ అనుమతి తప్పనిసరని ఇదే తెలంగాణ ప్రభుత్వమే గతంలో ఉత్తర్వులు జారీచేసింది.

ఉన్న భూమిలో పది శాతం విస్తీర్ణంలో నీడనిచ్చే చెట్లు ఉంటే కచ్చితంగా దానిని అడవిగా పరిగణించాలంటూ ఫ్రాన్స్‌లో 2019లో జరిగిన కాప్ సదస్సులో కుదిరిన అంతర్జాతీయ ఒప్పందం స్పష్టం చేస్తున్నది. ఇక.. మన జాతీయ పక్షి నెమలి గుడ్డును చిదిమినా కనీసంగా మూడేండ్ల పాటు కటకటాలు లెక్కించాల్సిందేనని వన్యప్రాణి చట్టాలు హెచ్చరిస్తున్నాయి. మరి.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఒకటీ అరా కాదు! 400 ఎకరాల విస్తీర్ణంలో దట్టమైన చెట్లు, అరుదైన జీవజాలం ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వమే దానిని అడవి కాదంటున్నది.

చట్టాలను తుంగలో తొక్కి వందల ఎకరాల్లో అడవిని ధ్వంసం చేయడంతో పాటు యథేచ్ఛగా వన్యప్రాణి చట్టాలను ఉల్లంఘించి మూగజీవాల ఉసురు తీసుకుంది. పైపెచ్చు.. సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీ గురువారం హెచ్‌సీయూ భూముల్ని పరిశీలించేందుకు వస్తున్న దరిమిలా 400 ఎకరాల్లో అసలు అడవేలేదనే నివేదికలు రూపొందించి తప్పుదోవ పట్టించేందుకు పన్నాగం పన్నుతున్నది. ఈ నేపథ్యంలో అసలు అడవి అంటే ఏంటి? చట్టాలు ఏం చెప్తున్నాయి? న్యాయస్థానాలు ఏమి తీర్పులిచ్చాయి? అంతర్జాతీయ ఒప్పందాల సారాంశమేంటి? అంతకుమించి వన్యప్రాణి చట్టాలు ఏమని ఘోషిస్తున్నాయి? రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడింది? అనే వాస్తవాలపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం.

సుప్రీం ఉత్తర్వులు బలాదూర్!

ఏది అటవీ ప్రాంతం? కంచ గచ్చిబౌలిలో విధ్వంసం తెరమీదకొచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్న ప్రశ్న ఇదే. రేవంత్ సర్కారు 400 ఎకరాల్లో ఉన్నది అడవి కాదంటున్నది. కానీ విద్యార్థులు, పర్యావరణవేత్తలు, మేధావులు అందరూ అది అడవేనంటున్నారు. ఒక ప్రభుత్వం.. వ్యక్తులు ముఖ్యం కాదు. చట్టాలు, కోర్టు తీర్పులు ఏం చెప్తున్నాయనేది ప్రధానం. దేశ అత్యున్నత న్యాయస్థానం 1996లో ఇచ్చిన ఉత్తర్వులు అత్యంత కీలకం. టీఎన్ గోదావర్మన్ తిరుముల్‌క్‌పాడ్ వర్సెస్ కేంద్రం కేసులో అడవికి స్పష్టమైన నిర్వచనం ఇచ్చింది. ఆ ఉత్తర్వుల మేరకు%ొ

%ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన అటవీ ప్రాంతం అది ప్రభుత్వ స్థలంలోనైనా, ప్రైవేటు స్థలంలోనైనా యజమానితో సంబంధం లేకుండా దానిని అడవిగా నిర్ధారించవచ్చు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రికార్డుల్లో లేనప్పటికీ ఒక ప్రాంతం దట్టమైన చెట్లతో నిండి అడవిగా ఉన్నట్లయితే దాని యజమాని ప్రభుత్వమైనా, ప్రైవేటు వ్యక్తి అయినా, సంస్థలైనా దానిని అడవిగా (డిక్షనరీ మీనింగ్) పరిగణించాలి.

సర్వోన్నత న్యాయస్థానం మరో సందర్భంగా ఇచ్చిన తీర్పులో అడవి విస్తృత పరిధిని వివరించింది. భూ యాజమాన్య వర్గీకరణతో సంబంధం లేకుండా కనీసం 10 హెక్టార్ల స్థలంలో చెట్లు విస్తరించిన భూభాగాన్ని అడవిగా పేర్కొన్నదని నిపుణులు చెప్తున్నారు.

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో జంతు, వృక్ష జాతులను మదింపు చేసి అరుణ్ వాసిరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి రాసిన 'యాన్ ఎకోలాజికల్ హెరిటేజ్ రిపోర్ట్' ప్రకారం ఆ భూముల్లో 233 పక్షి జాతులు, 13 ఉభయచరాలు, 32 సరీసృపాలు, మచ్చల జింక వంటి అనేక జంతువులున్నాయి. ప్రపంచంలోనే అత్యంత అరుదైన సాలీడు జాతులైన ముర్రిసియా హైదరాబాదెన్సిస్ ఉంది. ఈ సాలీడు హైదరాబాద్‌లో మాత్రమే కనిపించే అరుదైన జాతిగా వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

ఈ ప్రాణులన్నిటికీ వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్-1972తోపాటు 400 ఎకరాలకు అటవీ పరిరక్షణ చట్టం-1980 వర్తిస్తుందని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.


రేవంత్ సర్కారు చేసిందేమిటి?

400 ఎకరాల్లో ఏముంది? అసలు అది అడవా? కాదా? అక్కడ ఏమున్నాయి? అనే దానిపై ముందుగా కనీస మదింపు (అధ్యయనం) చేయించలేదు. అటవీ శాఖను అందులో భాగస్వామ్యం చేయకుండా ఏకపక్షంగా టీజీఐఐసీతోనే ముందుకుపోయింది. ఈ క్రమంలో అటవీ, వన్యప్రాణి, వాల్టా చట్టాలను బుల్డోజర్ల కింద నలిపివేసింది.

అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారమైనా అది అడవే%ొ

%చివరకు అంతర్జాతీయ ఒప్పందాలను పరిశీలించినా.. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు అటవీ ప్రాంతం కిందికే వస్తాయి. భారత ప్రభు త్వం కాన్ఫరెన్స్ ఆఫ్ పారిస్ (కాప్)-19లో 9-క్యోటో ప్రొటోకాల్‌పై సంతకం చేసింది. దీని ప్రకారం అటవీ ప్రాంతాన్ని గుర్తించడంలో కొన్ని ప్రమాణాలను పొందుపరిచారు. ము ఖ్యంగా క్రౌన్ కవర్ పర్సంటేజీ (కెనోపీ)ని ప్రామాణికంగా తీసుకున్నారు. కెనోపీ అంటే నీడనిచ్చే చెట్లను ప్రామాణికంగా తీసుకోవాలని అర్థం.

ఇందులో భాగంగా భారతదేశం కొన్ని ప్రమాణాలను నిర్ధారించుకుంది. దీనిప్రకారం కనీసం హెక్టారు విస్తీర్ణంలో రెండు మీటర్ల ఎత్తు ఉన్న నీడనిచ్చే చెట్లు పది శాతం వరకు ఉం డాలి. ఆ భూమి యజమాని ప్రభుత్వమైనా, ప్రైవేటు అయినా, సంస్థ అయినా సరే! దానిని అడవిగా గుర్తించాలి. ఈ క్రమంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో ఎన్ని భారీ చెట్లు ఉన్నాయో.. ఎంతటి అరుదైన జంతు, జీవజాలం ఉన్నదో తెలిపేందుకు అనేక నివేదికలు ఉన్నాయి. అయినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అది అడవి కాదని భ్రమింపజేసేందుకు నివేదికలు రూపొందిస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి.



2. An amount of Rs.50.00 (Rupees Fifty Only) per tree for urban residential and institution areas and Rs.100.00 (Rupees Hundred only) per tree for commercial areas shall be payable towards inspection fee as prescribed under WALTA 2002 & WALTA Rules 2004 and amendments therein. The inspection fee shall be paid online through the department's website or through TS-iPASS Common Application Form. A system generated receipt shall be made available to the applicant towards the fee paid.

3. If the proposed land for tree felling is recorded as "forest" in any Government record (Revenue/Forest) and as defined by the Hon'ble Supreme Court of India, the provisions of Forest (Conservation) Act (FCA), 1980, will be attracted as per the orders of Hon'ble Supreme Court in W.P. Civil No.202 of 1995. In such cases, prior permission of Government of India will be essential for felling the trees and conversion (PTO)

9. If the proposed area for felling of trees is more than 2 Ha, it will be categorised as **High Risk Category**. If the area is less than 2 Ha, the Forest Range Officer will test check 10% of the trees listed in the Enumeration List on random basis covering the entire area. However, if the proposed area is more than 2 Ha falling into high risk category, the Forest Divisional Officer/District Forest Officer/Designated Officer shall carry out the test check of 10% of the trees in the Enumeration List, in addition to test check done by the Forest Range Officer.

10. In land proposed for tree felling, if no yield of timber is expected, and by and large only firewood/root wood is expected, the applicant shall lay Sample Plots of 10 M x 10 M size for every 1 acre (0.4 Ha.) of land and arrive at the yield of firewood as well as faggot/root wood as the case may be. Such wood should be stacked in regular shaped stacks for arriving at the accurate yield figures; these should not be heaped irregularly. All the Sample Plots and extracted produce shall be 100% test checked by Forest Section Officer and 20% by the Forest Range Officer.

11. After verification/test check of the Enumeration List & the produce as detailed above, the Forest Range Officer will submit the Inspection Report online along with Enumeration List and **Estimate Of Yield** of Forest Produce (Timber and Fire/faggot/root wood) species wise including Bamboo, if any, to the Forest Divisional Officer/ District Forest Officer/Designated Officer in **Annexure-V**.

12. Inspection report of the Forest Range Officer in the prescribed **Annexure-V** shall be submitted to the Forest Divisional Officer/District Forest Officer/Designated Officer concerned online within one working days (24 hours) of the inspection in case of applications filed through TS-iPASS and within one week in other cases.

13. Scanned copy of inspection report shall be sent to the applicant on his registered e-mail address within (48) hours apart from SMS alert in case of application filed through TS-iPASS and within three working days in

సుప్రీంకోర్టు రికార్డుల్లోనూ 'కంచ గచ్చిబౌలి అడవి'

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి మొదలు పర్యావరణవేత్తలు, మేధావులు, దేశంలోని చట్టాలు, అంతర్జాతీయ ఒప్పందాలు అది అడవేనని చెప్తున్నాయి. మూగజీవాలు సైతం మహాప్రభో.. ఇది అడవే అంటూ జీవి విడుస్తున్నాయి. చివరకు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకున్న దేశ అత్యున్నత న్యాయస్థానం సైతం రికార్డు ఆఫ్ ప్రొసీడింగ్స్‌లో 'కంచ గచ్చిబౌలి ఫారెస్టు, స్టేట్ ఆఫ్ తెలంగాణ' అని స్పష్టంగా పేర్కొన్నది. కానీ ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అది అడవి కాదని వాదిస్తున్నది.

కంచ గచ్చిబౌలి భూముల విధ్వంసాన్ని సుమోటోగా స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ భూములను ఫారెస్టుగా పేర్కొన్నది. కాగా వివాదం దరిమిలా చోటుచేసుకున్న పరిణామాల్లో భాగంగా ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించి నివేదిక అందించాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇచ్చిన రిజిస్ట్రార్ అందులో 'అటవీ ఆవాసం' అని పొందుపరచడం అది అడివేనని అనడానికి మరో సాక్ష్యం. నెమళ్లు, జింకలు, పక్షులకు ఆవాసమైన 100 ఎకరాలు ధ్వంసం చేసినట్టు నివేదికలో పేర్కొనడం గమనార్హం.

మరో ఉల్లంఘన..

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా వివాదాస్పద భూములుల్లోకి ప్రవేశించి అక్రమంగా సైన్ బోర్డులు పాతింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి పనులు చేపట్టరాదని సుప్రీంకోర్టు స్టే విధించింది. వాస్తవ పరిస్థితిని పరిశీలించి, నిజ నిర్ధారణతో నివేదిక ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ గురువారం హైదరాబాద్ రానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. బుధవారం మధ్యాహ్నం వివాదాస్పద భూముల్లోకి వెళ్లిన రెవిన్యూ అధికారులు 'ఈ భూమి టీజీఐఐసీ లిమిటెడ్‌కు చెందినది' అని బోర్డులు పాతారు. జీవో ఎమ్మెస్ నంబర్ 54, తేదీ 26/06/ 2024, రెవెన్యూ జనరల్ అడ్మినిస్ట్రేషన్ అని బోర్డుపై పేర్కొన్నారు. ఎంపవర్డ్ కమిటీని తప్పుదోవ పట్టించటానికే అధికారులు సైన్ బోర్డులు పాతినట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

హరితహారం చెట్లు అందులోనే ..

ఇవే భూముల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పథకం కింద దాదాపు 5 లక్షలకు పైగా మొక్కలు నాటినట్టు అటవీ శాఖ నివేదికలు చెప్తున్నాయి. టేకు, వేప, అల్లనేరెడు, రావి, జువ్వి చెట్లు విస్తారంగా పెంచినట్టు రికార్డులు చెప్తున్నాయి. తొలిదశ, మలిదశలో నాటిన చెట్లు పెరిగి పెద్దవయ్యాయని హెచ్‌సీయూ విద్యార్థులు చెప్తున్నారు. ఈ చెట్లు అన్ని కూడా 1969 తెలంగాణ అటవీ చట్టం పరిధిలోకి వచ్చే వృక్ష జాతులే. ఈ చెట్లను ఎలాంటి అనుమతి లేకుండా రాత్రికి రాత్రే నరికివేసినట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

కంచ గచ్చిబౌలి మెడోట్కక్లైమేట్..

జింకలు మెడో ట్కక్లైమేట్‌ను అమితంగా ఇష్టపడుతాయని, దుప్పులు, నెమళ్లు ఇష్టంగా పెరుగుతాయని జంతు పరిశోధకులు చెప్తున్నారు. తుప్పతో కూడిన ఖాళీ భూమి, స్క్రబ్ అడవి, గడ్డి భూములు, నీటి కుంటలు కలిసి ఉన్న ప్రాంతాన్ని మెడోట్కక్లైమేట్ అంటారు. కంచ గచ్చిబౌలి భూములు అద్భుతమైన మెడోట్కక్లైమేట్ ఉన్న ఆవాసమని అటవీ శాఖ రిటైర్డ్ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. మేత మేయటానికి, తిరగటానికి, సంతానోత్పత్తికి ఇటువంటి ఆవాసం అనువుగా ఉంటుందని ఆయన వివరించారు. తాను సర్వీస్‌లో ఉన్నప్పుడు ఈ భూముల్లో మచ్చల జింకలు, దుప్పులు చూశానని ఇప్పుడు వాటి సంతతి ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ జింకలు లేవని వాదించటం మూర□త్వమే అవుతుందన్నారు.

అత్యంత కఠినంగా వన్యప్రాణి రక్షణ చట్టం-1972

దేశంలో వన్యప్రాణులను రక్షించేందుకు కఠినమైన చట్టాలు అమలవుతున్నాయి. ముఖ్యంగా జాతీయ పక్షి నెమలి క్యాటగిరీకి చెందిన షెడ్యూల్-1 జాబితాలోని ప్రాణుల రక్షణకు మరింత కఠినమైన చట్టాలున్నాయి. ఒక వ్యక్తి నెమలి గుడ్డును కలిగి ఉన్నప్పటికీ కేసు నమోదు చేయవచ్చు.

సాధారణంగా రోడ్డు పక్కన వివిధ కారణాలతో చెట్లను నరికివేయడం చూస్తాం. అయితే ఆ చెట్లపై ఉన్న పక్షిగూళ్లను ధ్వంసం చేయడం కూడా నేరమే అని ఈ చట్టం చెప్తున్నది.

ఒక వ్యక్తి తుపాకీ పట్టుకొని పక్షులు, జంతువులను వెంటాడటం మాత్రమే వేట (హంటింగ్) కాదని చట్టం చెబుతున్నది. వాటి ఆవాసాలను ధ్వంసం చేసి నిలువ నీడ లేకుండా చేసినా అది వేటాడటం కిందకే వస్తుందని స్పష్టం

చేస్తున్నది.

కఠిన చట్టానికే నిలువునా తూట్లు%ొ

%కంచ గచ్చిబౌలిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వందలాది బుల్డోజర్లతో విధ్వంసానికి పాల్పడింది. వన్యప్రాణి రక్షణ చట్టం-1972కు నిలువునా తూట్లు పొడిచింది.

అక్కడ ఎన్నో నెమళ్లు గూడు చెదిరి ప్రాణాలను కాపాడుకునేందుకు పారిపోయాయి. చిమ్మ చీకటిలో బుల్డోజర్ల కింద నలిగిపోయినవి ఎన్ని? ఇనుప బకెట్ల కింద నలిగిపోయిన నెమళ్ల గుడ్లు.. చెదిరిపోయిన గూళ్లు ఎన్ని వందలో? అనేది ఎవరికీ అంతుబట్టని విషాదం.

ఆవాసాలు చెదిరి దుప్పులు, జింకలు, ఇతర జంతువులు తలోదిక్కు పారిపోయాయి. ఈ క్రమంలో అనేకం మృత్యువాతపడుతూనే ఉన్నాయి.

హెచ్‌సీయూలోని 400 ఎకరాల విస్తీర్ణంలో పరిశోధక విద్యార్థుల అధ్యయనం ప్రకారం.. షెడ్యూల్-1 పరిధిలోకి వచ్చే 28 రకాల పక్షులు, అరడజను సరీసృపాలు ఉన్నాయి. షెడ్యూల్-2 పరిధిలోకి వచ్చే సరీసృపాలు, ఇతర జంతుజాలం కూడా వేల్లో ఉన్నాయి.

మరి ఎవరిని శిక్షించాలి?!

వన్యప్రాణి రక్షణ చట్టం-1972లోని సెక్షన్-2 ప్రకారం వన్యప్రాణులను చంపినా, చావుకు కారణమైనా చివరికి వాటి గూడును ధ్వంసం చేసినా కఠిన శిక్షలు ఉన్నాయి. ముఖ్యంగా షెడ్యూల్-1లోని నెమళ్ల వంటి వాటిని చంపినా, వాటి గూడును ధ్వంసం చేసినా 3-7 సంవత్సరాల జైలుశిక్ష, రూ.25 వేల నుంచి



రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదే షెడ్యూల్-2లోని వాటిని చంపినా, హాని కలిగించినా ఇదే రకమైన శిక్ష అమలుకు అవకాశం ఉందని చట్టం చెబుతున్నది.

పర్యావరణంపై కేసీఆర్ ప్రేమకు నిదర్శనం జీవో 23

సాధారణంగా దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారానికో, గుర్తుకు వచ్చినపుడో, ఇంకో సందర్భంలో మాత్రమే మొక్కలు నాటడంపై దృష్టి సారిస్తాయి. కానీ ఏటా మొక్కలు నాటడాన్ని ఓ యజ్ఞంలా చేపట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించింది. పదేండ్లలో దాదాపు 230 కోట్లకు పైగా మొక్కలను నాటడంతో పచ్చదనం పెంపులో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేందుకు కఠినమైన నిబంధనల్ని కూడా కేసీఆర్ ప్రభుత్వం రూపొందించింది. అందుకు జూలై 5, 2017న తీసుకువచ్చిన జీవో 23 నిదర్శనం. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా ఇష్టానుసారంగా చెట్లను నరికివేయొద్దనే సదుద్దేశంతో అటవీ పరిరక్షణ చట్టం-1980, సుప్రీంకోర్టు ఉత్తర్వులు-1995, వాల్టా చట్టం-2002, 2004.. ఇలా అన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని కేసీఆర్ ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించింది. కానీ హెచ్‌సీయూ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జీవో 23 నిబంధనల్ని తుంగలో తొక్కింది. పైగా జీవో ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖనే బాధ్యత మరిచి అది అడవి కాదని భ్రమింపజేసేందుకు నానా తంటాలు పడుతున్నది.

జీవో 23 చెబుతున్నది ఇది%ొ

%రెండు హెక్టార్లలోపు విస్తీర్ణంలో చెట్లను నరికివేయాలంటే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) ఆ ప్రాంతాన్ని పరిశీలించి%ొ% ర్యాండమ్‌గా పది శాతం విస్తీర్ణంలోని చెట్ల (రకాలు) జాబితాను రూపొందించి, నిబంధనలకు అనుగుణంగా అనుమతి ఇవ్వాలి.

రెండు హెక్టార్లకు మించి ఉన్నట్లయితే దానిని హైరిస్క్ క్యాటగిరీగా పరిగణిస్తారు. అందుకే ఇక్కడ ఎఫ్ఆర్వో ర్యాండమ్‌గా పది శాతం విస్తీర్ణంలో చెట్ల (రకాలు) జాబితాను రూపొందించిన తర్వాత డివిజన్ లేదా జిల్లా అటవీ శాఖ అధికారి సమగ్రంగా పరిశీలించాలి.

యూకలిప్టస్, సుబాబుల్, క్యాజురినా వంటి మినహాయింపులు ఉన్న చెట్లను నరికివేయాలంటే అనుమతి అవసరంలేదు. కానీ దరఖాస్తుదారుడు కచ్చితంగా స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ సర్టిఫికేషన్) ఇవ్వాలి. ఇతర చెట్లు ఉంటే మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

రెండు హెక్టార్లకు మించిన విస్తీర్ణంలో చెట్ల నరికివేత చేపడితే వాల్టా-2002, 2004 ప్రకారం కచ్చితంగా దరఖాస్తుదారుడు నరికిన చెట్ల సంఖ్యకు రెట్టింపులో మొక్కలను నాటాలి. ఒకవేళ నాటకపోతే అధికారులు అందుకయ్యే మొత్తాన్ని వసూలు చేయాలి.

రేవంత్ సర్కారు చేసిందేమిటి%ొ

%సెంట్రల్ యూనివర్సిటీలో రెండు హెక్టార్లు కాదు%ొ% 161.87 హెక్టార్లలో వందలాది బుల్డోజర్లతో అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసింది. ఇందుకోసం ఎక్కడా నిబంధనలను అమలు చేయలేదు.

అందులో 90 శాతం సుబాబుల్ చెట్లు ఉన్నాయంటూ అటవీ శాఖతో నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఇది వాస్తవం కాదని పరిశోధక విద్యార్థులు రూపొందించిన డాక్యుమెంటరీలు, నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వం చెప్తున్నదే నిజమైనా%ొ% జీవో 23 ప్రకారం టీజీఐఐసీ చెట్ల నరికివేతకు దరఖాస్తు చేసుకోవాలి. సుబాబుల్ చెట్లు అయినప్పటికీ ఒక్కో చెట్టుకు రూ.500 చొప్పున చెల్లించాలి. (కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జగిత్యాల ప్రాంతంలో ఒక చోట ఆరువేల చెట్లను నరికివేయాల్సి వచ్చినపుడు కేసీఆర్ ప్రభుత్వం ఇలా సుమారు రూ.30 లక్షలను నీటిపారుదల శాఖ పరంగా చెల్లించడమే కాకుండా అన్ని నిబంధనల్ని అమలు చేసింది. ఇక్కడే కాదు ప్రతిచోటా చెట్ల నరికివేతలో నిబంధనల్ని అమలుచేసింది.)

కానీ హెచ్‌సీయూ భూముల విషయంలో అసలు దరఖాస్తే చేయలేదు. దీంతో అటవీ శాఖ అధికారులు 400 ఎకరాల్లో పరిశీలన చేసి చెట్ల జాబితానే రూపొందించలేదు. అలాంటప్పుడు 90 శాతం సుబాబుల్ చెట్లు ఉన్నాయని నివేదిక ఎలా రూపొందిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

400 ఎకరాల్లో అరుదైన జీవజాలం ఉందనేది వాస్తవం. ఈ నేపథ్యంలో వాటిలో కొన్నిరకాలు ట్రాన్స్‌లొకేషన్ చేయాల్సినవి ఉన్నాయని విద్యార్థులు చెప్తున్నారు. చాలామేరకు అరుదైనవి కావడంతో మళ్లీ వాటిని సృష్టించడమనేది సాధ్యం కాదంటున్నారు. దీంతో ప్రభుత్వమే నిబంధనల్ని ఉల్లంఘించి అసలు దరఖాస్తే చేయకుండా, అనుమతి తీసుకోకుండా వందల ఎకరాల్లో అడవిని ధ్వంసం చేసింది.

ఈ క్రమంలో అటవీ పరిరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తే మూడు నెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్షతో పాటు రూ.10వేల వరకు జరిమానా విధించే అవకాశాలున్నట్టు అధికారులే చెప్తున్నారు. మరి.. ఇక్కడ ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘించినందున శిక్ష ఎవరికి వేయాలి?

క్యోటో ఒప్పందం ప్రకారం

ఉన్న భూమిలో పది శాతం విస్తీర్ణంలో నీడనిచ్చే చెట్లు ఉంటే కచ్చితంగా దానిని అడవిగా పరిగణించాలంటూ అంతర్జాతీయ ఒప్పందాలు చెబుతున్నాయి.

గోదావర్మన్ తిరుముల్‌క్‌పాడ్

వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీం తీర్పు అది ప్రైవేటు భూమిగాని%ొ% సర్కారు జాగా గాని%ొ% కనీసంగా పది హెక్టార్లకు మించిన విస్తీర్ణంలో చెట్లు విస్తరిస్తే అది అడవి అన్నది సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు.

తెలంగాణ సర్కారు జీవో 23 ప్రకారం

కనీసంగా రెండు హెక్టార్లకు మించిన స్థలంలో చెట్లు ఉంటే వాటిని ముట్టుకోవాలన్నా అటవీ శాఖ అనుమతి తప్పనిసరి. ఇది తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 23 సారాంశం.

వన్యప్రాణి ఒప్పందం- 1972 ప్రకారం

ఇక%ొ% మన జాతీయ పక్షి నెమలిని కాదుబీ దాని గుడ్డును చిదిమినా కనీసంగా మూడేండ్ల పాటు కటకటాలు లెక్కించాల్సిందేనని వన్యప్రాణి చట్టాలు హెచ్చరిస్తున్నాయి.

## పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచే ఔషధం ఇది.. ఇంకా ఏమేం లాభాలు కలుగుతాయంటే..?

సత్యమేవ జయతే – ఆరోగ్య చిట్కాలు

అరటి పండ్లు అంటే చాలా మందికి ఇష్టమే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ధర కూడా తక్కువగానే ఉంటుంది. అరటి పండ్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. అయితే కేవలం అరటి పండ్లే కాదు.. అరటి పువ్వు కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అరటి పువ్వును కొందరు కూరగా వండుకుని తింటుంటారు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది. అరటి పువ్వులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్ సమృద్ధిగా ఉంటాయి.

కంటి చూపు సమస్యకు..

అరటి పువ్వులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్ల సమస్యలను తగ్గిస్తుంది. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అరటి పువ్వులో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. ఈ పువ్వులో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. అరటి పువ్వులోని విటమిన్ ఇ పురుషులకు ఎంతో మేలు చేస్తుంది. తరచూ అరటి పువ్వును తింటే పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఒత్తిడి, ఆందోళన, నీరసం, అలసట తగ్గుతాయి.

ఎముకల ఆరోగ్యానికి..

అరటి పండు కన్నా అరటి పువ్వులోనే పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే క్యాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పువ్వులోని మెగ్నిషియం కండరాల పనితీరును సక్రమంగా ఉంచుతుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తరచూ అరటి పువ్వును తింటే మేలు జరుగుతుంది. అరటి పువ్వులో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వులోని జింక్ రోగ నిరోధక శక్తిని



పెంచుతుంది. శిరోజాలు, గోర్లకు సంరక్షణను అందిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు..

అరటి పువ్వుల్లో క్వెర్సెటిన్, కాటెకిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అరటి పువ్వులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అరటి పువ్వును తరచూ తింటే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు తరచూ ఈ పువ్వును కూరగా వండుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి కూడా ఈ పువ్వు ఎంతో మేలు చేస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా అరటి పువ్వుతో అనేక లాభాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



# ప్రమాదంలో బయోడై'వర్సిటీ'.. అభివృద్ధి మాటున పర్యావరణం అంతం

**చరిత్ర, పర్యావరణం, అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్న హెచ్‌సీయూ**

**- అలాంటి వర్సిటీ భూములపై సర్కారు కత్తి..**

**- అదే జరిగితే జీవ వైవిధ్యం ఇక కనుమరుగే.. నెమలి నాట్యం, నక్షత్ర తాబేలు సోయగం**

**- దుంకే మచ్చల జింకలు ఇకపై గత చరిత్రే.. కాపాడలేకపోతున్న వన్యప్రాణి రక్షణ చట్టం**






సత్యమేవ జయతే – హైదరాబాద్

నిన్నటివరకూ చెంగుచెంగున ఎగిరి దుంకిన అక్కడి జింక పిల్లల బతుకు కుక్కల చేతిలో విస్తరిలా మారింది. 200 కోట్ల ఏండ్ల చరిత్ర కలిగిన అక్కడి మష్రూమ్ రాక్ మౌన రోదన చేస్తున్నది. మొన్నటి వరకూ నిశ్చింతగా కనిపించిన అక్కడి కొలనులు కకావికలమౌతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలను నయం చేసే ఔషధ వృక్షాలు, 200 వరకూ పక్షి జాతులు ఇలా చెప్పుకొంటూ పోతే జీవ వైవిధ్యానికి కేరాఫ్‌గా నిలిచిన కంచ గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ అడవి అల్లకల్లోలంగా మారింది. ఆదాయమే పరమావధిగా హెచ్‌సీయూ భూములపై రేవంత్ ప్రభుత్వం సాగిస్తున్న దుశ్శాసన పర్వంతో అక్కడి చెట్టు, పుట్ట, జీవాలు బిక్కుబిక్కుమంటూ బతుకీడుస్తున్నాయి మరి.

జీవ వైవిధ్యానికి కేరాఫ్ హెచ్‌సీయూ

పూల మొక్కల జాతులు 700

క్షీరద జాతులు 10

సరీసృపాల జాతులు 15

పక్షి జాతులు 200

దేశంలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఒకటైన హైదరాబాద్ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) నిరసన ప్రదర్శనలకు వేదికగా మారింది. హెచ్‌సీయూ భూములపై రేవంత్ ప్రభుత్వం కత్తిగట్టడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి తమ నిరసనను ధైర్యంగా వెలిబుచ్చుతున్నారు. అభివృద్ధి పేరుతో క్యాంపస్ వాతావరణం బలికావడానికి వారు ఎంతమాత్రం అంగీకరించడం లేదు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల పచ్చని భూమిని టెక్నాలజీ పార్క్ పేరిట ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం వేలం వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడాన్ని విద్యార్థులు జీర్ణించుకోలేకపోయారు.

విద్యార్థులకు ఇది నిరసన మాత్రమే కాదు. ప్రాణం కోసం పోరాటం. ఇది చరిత్ర, పర్యావరణం, అభివృద్ధి.. మూడూ ఉన్న త్రివేణి సంగమం. హైదరాబాద్ చరిత్రలో భాగమైన, జీవ వైవిధ్యం సమృద్ధిగా ఉన్న ఈ హెచ్‌సీయూ ప్రాంతం భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. పర్యావరణపరంగా సుసంపన్నమైన ఈ భూమిని వేలం వేయాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రణాళికలపై పౌర సమాజ సంస్థలు, పర్యావరణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇది అభయారణ్యమే

15 ఏండ్ల కిందట ఆగస్టు 2008–ఆగస్టు 2009 మధ్య హైదరాబాద్ యూనివర్సిటీ పరిశోధకులు, ప్రపంచ వన్యప్రాణి నిధి (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ప్రతినిధులు అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా తంపాల్ నేతృత్వంలో హెచ్‌సీయూలో సర్వే చేపట్టారు. ఈ బృందం హెచ్‌సీయూలోని వివిధ రకాల జీవ జాతుల వివరాలతో ఓ నివేదికను రూపొందించింది. ఆ నివేదికలో మూలికలు, చెట్లతోపాటు ఉభయచరాలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు వంటి అనేక జీవజాతులు హెచ్‌సీయూ అడవిలో ఉన్నట్టు తేల్చి చెప్పింది. దీంతో హెచ్‌సీయూ భూముల్లో నిర్మాణాలు చేపట్టాలన్న వాదనలు వచ్చినప్పుడు ఉదయ్‌కృష్ణ నేతృత్వంలోని 'వాటా ఫౌండేషన్' జీవజాలం పక్షాన పోరాటాన్ని కోర్టుకు తీసుకెళ్లింది. తెలంగాణ హైకోర్టులో వారు దాఖలు చేసిన పిటిషన్‌లో ఈ భూమి రియల్ ఎస్టేట్ కంటే ఎంతో గొప్పదని పేర్కొంది. ఇదొక జీవవైవిధ్య ఆశ్రయ స్థలమని, ఇక్కడ జీవిస్తున్న అనేక జీవజాతులకు అది అభయారణ్యమని వాటా ఫౌండేషన్ వాదించింది.

మష్రూమ్ రాక్ ఉద్యమం

హైదరాబాద్‌ను ఆకర్షించేది చెరువులు, వారసత్వ భవనాలు మాత్రమే కాదు.. నగరంలో ప్రత్యేకత కలిగిన రాతి నిర్మాణాలు కూడా నగర అభివృద్ధికి మౌన సాక్ష్యాలుగా నిలిచాయి. హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిలో ప్రసిద్ధ మష్రూమ్ రాక్ (పుట్టగొడుగు శిల) ప్రత్యేక స్థానం సంపాదించింది. ఇది కేవలం భౌగోళిక అద్భుతం మాత్రమే కాదు, ఇప్పుడు ప్రతిఘటనకు ప్రతీకగా మారింది. పర్యావరణపరంగా సుసంపన్నమైన ఈ భూమిని వేలం వేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగడంతో మష్రూమ్ రాక్ ఉద్యమానికి ముఖ చిత్రంగా మారింది.

విద్యార్థులు ఈ రాయి చుట్టూ చేరి ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ హైదరాబాద్ సహజ వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా) ద్వారా నిబంధన సంఖ్య 13ను తీసుకొచ్చారు. ఈ చట్టం కారణంగా దేశంలో శిలలను సహజ వారసత్వంగా గుర్తిస్తూ చట్టబద్ధంగా రక్షించే ఏకైక నగరంగా హైదరాబాద్ నిలిచింది. అయితే తర్వాత హెరిటేజ్ యాక్ట్ వచ్చినా ఈ సహజ అద్భుతాలను కాపాడే బాధ్యతను పూర్తిగా నెరవేర్చలేకపోయింది.

సొసైటీ టు సేవ్‌రాక్స్ వైస్ ప్రెసిడెంట్ సంగీతావర్మ మాట్లాడుతూ.. హైదరాబాద్ శిలలు దాదాపు 2 బిలియన్ సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పారు. ఈ ప్రాచీన శిలా నిర్మాణాల చుట్టూ ఉన్న ప్రాంతాలను తొలగించడం వల్ల ఇప్పటికే తీవ్రమవుతున్న హైదరాబాద్ నీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ శిలా ప్రాంతాలు భూగర్భ జలాల నిల్వలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రకతి సమతుల్యతకు ఎంతో అవసరమన్నారు.

హైదరాబాద్ అరబ్ స్ప్రింగ్స్!

ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు ఎప్పటి నుంచో విప్లవ నిరసనలకు సారథ్యంవహిస్తూ వస్తున్నారు. యువత వారి తాజా ఆలోచనలు, కొత్త పద్ధతులు ఈ ఉద్యమాలకు కొత్త ఊపును ఇచ్చాయి. 2010 అరబ్ స్ప్రింగ్‌లో యువత ఆధ్వర్యంలో జరిగిన డిజిటల్ మొబిలైజేషన్ ద్వారా నియంతృత్వ పాలనకు సవాల్ విసిరిన సందర్భం నుంచి గ్లోబల్ ట్కక్లెమేట్ స్ట్రైక్స్‌లో స్కూల్ పిల్లలు ప్రేరణగా మారిన దాకా ఈ చరిత్ర సాగుతూ వస్తోంది. ముంబైలో ఆరే అడవి రక్షణ ఉద్యమం నుంచి ఈశాన్య భారతంలో ఆదివాసీ అడవులు కాపాడే గడ్డిపాల ఉద్యమాలు వరకు విద్యార్థులు సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ ద్వారా పెద్ద ఎత్తున మద్దతును సమీకరించారు. హెచ్‌సీయూ విద్యార్థులు ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్, రీల్స్ ద్వారా హెచ్‌సీయూలో జరుగుతున్న దమనకాండను లోకానికి ఉన్నదిఉన్నట్టు చూయించారు. దీంతో ఈ ఉద్యమం యావత్తూ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.

కనిపించని అభయారణ్యాలు

మష్రూమ్ రాక్ మాత్రమే కాకుండా హెచ్‌సీయూలో బఫెలో సరస్సు, హై రాక్స్, వర్జిన్ రాక్స్, పీకాక్ సరస్సు వంటివి కూడా ఉన్నాయి. '400 ఎకరాల్లో ఉన్న ఈ జీవజాతులు, చెట్లను ఎక్కడికి తరలిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం లేదు' అని యూనివర్సిటీ సమీపంలో నివసించే నల్లగండ్ల నివాసి దిగ్విజయ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ ఎప్పుడూ ధైర్యసాహసాల నగరంగా నిలిచింది. ఇక్కడి ప్రజలు తాము ప్రేమించే ప్రకృతిని, వారసత్వాన్ని కాపాడేందుకు ఎప్పుడూ ఒక్కటై నిలిచారు. చేవెళ్ల గగ్గిళ్ల వృక్షాల నుంచి దామగుండం అరణ్యాల వరకు, ఇప్పుడు హైదరాబాద్ యూనివర్సిటీ గ్రీన్‌హార్ట్ కోసం జరుగుతున్న పోరాటం వరకు నగర ప్రజలు ఎల్లప్పుడూ తమ సహజ సంపదను కాపాడేందుకు ముందుంటున్నారని విశ్లేషకులు చెప్తున్నారు.

మష్రూమ్ రాక్ నీడలో%ొ%

డిజిటల్ యుగానికి చాలా కాలం ముందే, స్మార్ట్‌ఫోన్లు లేకపోయినప్పుడు, సోషల్ మీడియా లేనప్పుడు లెక్చరర్లు, విద్యార్థులు హెచ్‌సీయూలోని మష్రూమ్ రాక్ దగ్గరికి వెళ్లి దాని నీడలో ఓదార్పు పొందేవారు. ప్రేరణ పొందేవారు. హైదరాబాద్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థిని, సినిమా నిర్మాత–దర్శకురాలు ఉమా మాగల్ మాట్లాడుతూ.. 'పూర్వ విద్యార్థులకు మష్రూమ్ రాక్ అనేది కేవలం గతకాల జ్ఞాపకం మాత్రమే కాదు, అది సజీవ జ్ఞాపకం. తమ యవ్వనంలో శాశ్వత భాగం' అని చెప్పారు. హైదరాబాద్‌లోని పురాతన గ్రానైట్ రాళ్లు కూడా కాలప్రమాణాన్ని తట్టుకుని నిలిచి, మానవ చరిత్రకు సాక్షిగా నిలిచాయి." హెచ్‌సీయూ పూర్వ విద్యార్థి ఉమా మగల్ అన్నారు. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తన భార్యకు ఈ మష్రూమ్ రాక్ వద్దే ప్రపోజ్ చేయడం విశేషం.

200 కోట్ల ఏండ్ల నాటి పుట్టగొడుగు శిల

హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉన్న మష్రూమ్ రాక్ దాదాపు 200 కోట్ల సంవత్సరాల నాటిదని సేవ్ రాక్స్ సొసైటీ సెక్రటరీ ఫ్రాకే ఖాదర్ తెలిపారు. భూమి పొరలు ఒకదానికొకటి రాపిడికి గురవ్వడం వల్ల 200 ఏండ్ల కిందట ఈ శిల ఏర్పడినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ మొత్తంలో ఇలాంటి శిల నిర్మాణం మరెక్కడా కనిపించలేదని గుర్తు చేశారు. ఈ రాయి చుట్టూ ఏదైనా నిర్మాణాలు లేదా తవ్వకాలు జరిగితే, మష్రూమ్ రాక్ ఉనికికే ప్రమాదమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

హైదరాబాద్ సాలీడుకు ఆవాసం

కంచ గచ్చిబౌలిలోని పచ్చిక మైదానంలో కనిపించే జీవ వైవిధ్యం, వృక్ష జాతులు ఈ భూప్రపంచ మీద మరెక్కడా కనిపించదని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా కనిపించని ఓ అరుదైన సాలీడును 2010లో ఇక్కడే కనుగొన్నట్టు చెప్తున్నారు. దానికి హైదరాబాద్ పేరు వచ్చేలా.. ముర్రిషియా హైదరాబాదెన్సీస్ అని నామకరణం చేసినట్టు రికార్డులు చూయించారు. హెచ్‌సీయూ వాతావరణంలో తప్ప మరెక్కడా ఈ జాతి సాలీడు కనిపించడంలేదని, ఈ కంచ గచ్చిబౌలి పర్యావరణానికి ఈ సాలీడు అలవాటు పడిపోయిందని చెప్తున్నారు.

కనుమరుగు దిశగా చాకలి జీడి

కుల వృత్తులకు దిక్సూచిగా మారిన శతాబ్దాలనాటి వృక్షాలకు కూడా కంచ గచ్చిబౌలి భూములు కీలకంగా ఉన్నాయి. ఉదాహరణకు ముప్పై, నలభై ఏండ్ల కిందట చెరువుల్లో బట్టలు ఉతికే చాకలి వాళ్లు.. దుస్తులను మార్కింగ్ చేయడానికి చాకలి జీడి (వాషర్‌మ్యాన్ నట్ లేదా మార్కింగ్ నట్) చెట్ల గింజలను వినియోగించేవారు. ఈ గింజతో మార్కింగ్ చేసి ఎవరి బట్టలు ఏమిటన్న విషయాన్ని దోబీ సోదరులు గుర్తించేవారు. తెలంగాణ చరిత్రకు, సంస్కృతికి వారసత్వంగా నిలిచిన చాకలి జీడి వంటి చెట్లు హెచ్‌సీయూలో ఉన్నాయి. అయితే ఇప్పుడు వీటి ఉనికి కూడా ప్రమాదంలో పడిపోయింది.

పోరాటం ఇప్పటిది కాదు

తమ హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని పచ్చని ప్రదేశాలను కాపాడుకోవడానికి విద్యార్థులు పోరాడటం ఇదే తొలిసారి కాదు. యూనివర్సిటీ గతంలోనూ అనేక నిరసనలను చవిచూసింది. విద్యార్థులు, అధ్యాపకులు ఇద్దరూ కలిసి ఒకేతాటిపై నిలబడి తమ ప్రాంగణ సహజ ఆవాసాలను కాపాడుకోవడానికి గతంలోనే ఎన్నోసార్లు ఉద్యమించారు.

అభివృద్ధి కోసం పర్యావరణాన్ని పణంగా పెట్టడాన్ని హెచ్‌సీయూ సిబ్బంది ధైర్యంగా ప్రతిఘటించారు. చెట్లు, ఖాళీ స్థలాలను కాపాడుకోవడం గురించి మాత్రమే వారు పోరాడటం లేదు. అభయారణ్యాన్ని కాపాడుకోవాలన్న కృతనిశ్చయంతో వారు అప్పుడూ ఇప్పుడూ పోరాడుతున్నారు. యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సయ్యద్ హస్నేన్ పదవీ కాలంలోనూ వర్సిటీలో ఇలాంటి నిరసనలే జరిగాయి. వైద్య కళాశాల స్థాపన కోసం కేర్ ఫౌండేషన్‌కు 200 ఎకరాల భూమిని కేటాయించాలనే నిర్ణయాన్ని విద్యార్థులు, అధ్యాపకులు గతంలో వ్యతిరేకించారు. దీంతో ఈ నిర్ణయాన్ని వర్సిటీ అధికారులు పక్కనబెట్టారు. 2010లో వర్సిటీ నాలెడ్జ్ అండ్ ఇన్నోవేషన్ పార్క్‌ను స్థాపించాలనే దాని ప్రణాళికపై వ్యతిరేకత ఎదురైంది. దీంతో తప్పని పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టును వర్సిటీ పక్కన పెట్టింది. యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమైన విద్య, పరిశోధన కంటే వాణిజ్య వెంచర్లకు ప్రాధాన్యత ఇస్తుండటంపై బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రమాదంలో మన పాలపిట్ట

దసర పండుగ వచ్చిందంటే పాలపిట్టను చూడటం ఏండ్ల నుంచి తెలంగాణ సమాజం అనుసరిస్తున్న ఆచారం. కంచ గచ్చిబౌలి భూముల్లో రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టలు కూడా ఆశ్రయం పొందుతున్నాయి. అడవుల నరికివేత పెరుగడంతో జీవ, పక్షి జాతులతోపాటు పాలపిట్టల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. కంచ గచ్చిబౌలి అభయారణ్యంలో శతాబ్దాలుగా పాలపిట్టలు నివాసం ఉంటున్నాయి. అయితే, రేవంత్ ప్రభుత్వ చర్యలతో మన రాష్ట్ర పక్షి పాలపిట్ట కూడా ప్రమాదంలో పడినట్లయ్యిందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదంలో జీవాలు

క్షీరదాలుజి

మచ్చల జింకలు

అడవి పందులు

ముళ్ల పందులు

కుందేలు

ప్యాంగొలిన్లు

సరీసృపాలు

రస్సెల్స్ వైపర్

నాగుపాము

ఇండియన్ రాక్ పైథాన్

ఇండియన్ క్రైట్స్

ఇండియన్ మానిటర్ బల్లి

పక్షులు

రాబందులు

హాక్స్

కొంగలు

కార్మోరెంట్లు

హెరాన్లు

ఐబిస్

ఫ్లెమింగోలు

పెలికాన్లు

ఇండియన్

పిట్టలు

రేవంత్ ప్రభుత్వ చర్యలతో నాశనమయ్యే సరస్సులు

పికాక్ లేక్, బఫెలో లేక్ మరో మూడు సరస్సులు కూడా..

హెచ్‌సీయూలోని జీవజాలం

నెమలి

మచ్చల జింక

నాలుగు కొమ్ముల జింక

నక్షత్రపు తాబేలు

ఫ్లాప్ షెల్స్

అడవి పందులు

ఇండియన్ రాక్ పైథాన్

బూడిద రంగు ముంగీస

ముళ్ల పందులు

మానిటర్ బల్లులు

కుందేలు

బోవా పాములు

నాగుపాముజి

రస్సెల్స్ వైపర్

క్రెయిట్‌జి

క్వైల్స్‌జి

రాబందులు

హాక్స్‌జి

గ్రౌస్‌జి

క్వయిల్స్‌జి

ఏషియన్ ఓపెన్ బిల్

పెయింటెడ్ స్టార్క్

కార్మోరెంట్లు

అన్హింగాలు

పెలికాన్లుజి

హెరాన్లుజి

ఐబిస్ పక్షులు

కొంగలు

ప్యాంగోలిన్లు

క్రైట్స్‌జి

ఫ్లెమింగోలు

చట్టమైనా రక్షిస్తుందా??

వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 షెడ్యూల్ 1 కింద రక్షించాల్సిన ఏడు జీవజాతులు కంచ గచ్చిబౌలి భూములను తమ ఆవాసంగా చేసుకొని ఏండ్లుగా నివసిస్తున్నాయి. అయితే, రేవంత్ ప్రభుత్వ ఏకపక్ష చర్యలతో ఇప్పుడు ఈ జీవుల ఉనికి ప్రమాదంలో పడినట్లయ్యింది. వన్యప్రాణుల చట్టం ప్రకారం ఈ జీవులను రక్షించాలంటూ పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 కింద రక్షించాల్సిన ఏడు జీవజాతులు

నెమలిజి

బెంగాల్ మానిటర్ బల్లి

ఇండియన్ రాక్ పైథాన్

నాలుగు కొమ్ముల జింక

ఓస్ప్రే పక్షి

ఊసరవెల్లి

నక్షత్ర తాబేలు

ప్రమాదంలో ఔషధ వృక్షాలు

కంచ గచ్చిబౌలి భూముల్లో పూల మొక్కలు, సాధారణ వృక్షాలే కాదు.. ఆధునిక జీవనశైలి రోగాలను నయం చేయగల శక్తి కలిగిన ఔషధ వృక్షాలు, సుగంధ మొక్కలు కూడా ఉన్నాయి. ఇప్పుడు ఆ వృక్షాలు ప్రమాదంలో చిక్కుకొన్నాయి.

# మామిడి పండ్లతో కలిగే లాభాలు తెలిస్తే విడిచిపెట్టకుండా తింటారు..!

సత్యమేవ జయతే – ఆరోగ్య చిట్కాలు

సీజనల్ గా మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. వేసవి కాలంలోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో మామిడి పండ్లు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఈ పండ్లు సీజన్‌లో విరివిగా అందుబాటులో ఉంటాయి. జూలై నెల వరకు మామిడి పండ్లను ప్రజలు తింటూనే ఉంటారు. మామిడి పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. మామిడి పండ్లలో అనేక రకాల వెరైటీలు ఉంటాయి. కొందరు రసాలు అంటే ఇష్టపడతారు. కొందరికి కోత మామిడి పండ్లు ఇష్టం. ఆలా భిన్న రకాల రుచులను కలిగి ఉంటారు. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడమే కాదు చర్మాన్ని సంరక్షిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది.

క్యాన్సర్ రాకుండా..

మామిడి పండ్లలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే విటమిన్ సి వల్ల మన శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా మారుతుంది.



యవ్వనంగా కనిపిస్తారు. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మామిడి పండ్లను తరచూ తింటే వాటిల్లో ఉండే ఫినోలిక్ సమ్మేళనాలు పేగులు, రొమ్ము, ప్రోస్టేట్, ల్యుకేమియా వంటి క్యాన్సర్‌లు రాకుండా చూస్తాయి.

పోషకాలు అధికం..

100 గ్రాముల మామిడి పండ్లను తింటే సుమారుగా 70 క్యాలరీల శక్తి లభిస్తుంది. 17 గ్రాముల పిండి పదార్థాలు, 445 మైక్రో గ్రాముల బీటా కెరోటిన్, 765 మైక్రో గ్రాముల విటమిన్ ఎ, 1.12 మైక్రో గ్రాముల విటమిన్ ఇ, 4.2 మైక్రో గ్రాముల విటమిన్ కె, 156 మిల్లీగ్రాముల పొటాషియం, 0.5 గ్రాముల ప్రోటీన్లు, 27.7 మిల్లీగ్రాముల విటమిన్ సి, 1.8 గ్రాముల పీచు లభిస్తాయి. మామిడి పండ్లలో ఫైటో కెమికల్స్ పాలిఫినాల్స్, 17 రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. మామిడి పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ తగ్గేలా చేస్తుంది. హైబీపీ ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

మామిడి పండ్లను తింటే పురుషుల్లో వీర్యం అధికంగా ఉత్పత్తి అవుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మామిడి పండ్లను పాలతో కలిపి తీసుకుంట శరీరానికి బలం కలుగుతుంది. సన్నగా ఉన్నవారు బరువు పెరుగుతారు. మామిడి పండ్లలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మామిడి పండ్లతో ఫేస్ ప్యాక్‌లను తయారు చేసి ఉపయోగించవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. అయితే మామిడి పండ్లతో లాభాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఈ పండ్లను అతిగా తినకూడదు. తింటే విరేచనాలు అయ్యి శరీరంలో వేడి పెరిగే అవకాశం ఉంటుంది. కనుక ఈ పండ్లను మోతాదులోనే తినాలి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సిగ్గుచేటు

### బిసిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్, మరియు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంటగ్యాస్ సిలిండర్ ధరను50 రూపాయలు పెంచడాన్ని మరియు పెట్రోల్, డీజిల్ పై ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సాధారణ సబ్సిడీ ఇతర కేటగిర్లకు చెందిన రెండు రకాల సింగారులో 50 రూపాయలకు చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పేద ప్రజలపై భారం మోపడమేనన్నారు. దీంతో ప్రజలపై దాదాపు 7వేల కోట్ల భారం పడుతుందని పైగా పెట్రోల్ డీజిల్ పై 32,000 కోట్ల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం దారుణమన ఆయన మండిపడ్డామండిపడ్డారు. ఇప్పటికే ప్రజల జీవితాలు భారంగా మారాయని, తాజాగా గ్యాజర్ల పెంపుతో తీవ్రమైన ప్రభావం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చమురు గ్యాస్ ధరలు తగిన నేపథ్యంలో ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించడానికి బదులుగా ప్రభుత్వం అదనంగా భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి - తహశీల్దార్ ఫర్వీన్ షేక్



సత్యమేవ జయతే/హత్నూర: నిరుపేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకొని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఫర్వీన్ షేక్ అన్నారు. గురువారం నాడు మండలంలోని ముచ్చర్ల గ్రామాన్ని ఆమె సందర్శించి ఎల్ వన్ లిస్టులో ఉన్న 95 మంది నిరుపేదలు పండ్లు ప్రారంభించడం ఎందుకు వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులు సూచించిన అంచనాలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్లకు దశలవారీగా 5 లక్షల రూపాయల చొప్పున ఒక్కో లబ్ధిదారునికి చెల్లించనున్నట్లు చెప్పారు. బెస్మెట్ లెవెల్ పనులు చేసేందుకు తమకు సరిపడినంత స్తోమత లేదని కొందరు చెప్పగా, మరికొందరు ప్రభుత్వం ఇచ్చే కొలతలు మరీ తక్కువగా ఉన్నాయన్నారు. కనీసం 600ఫీట్లు ఏరియా బాగుంటదని లబ్దిదారులు కోరగా 500ఫీట్ల వరకు నిర్మించుకోవాలని తహశీల్దార్ సూచించారు. సకాలములో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోక పోతే మంజూరు క్యాన్సిల్ చేస్తామన్నారు. ఆర్థిక సహాయం కోసం స్వయం సహాయక గ్రూపులో ఉన్న మహిళలు లోన్ తీసుకునే వేసులు బాటు ప్రభుత్వం కల్పిస్తుంది అని అన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్, ఎంపిడిఓ శంకర్, ఎంపీవో యూసూపుద్దీన్ ,మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు, పంచాయతి సెక్రటరీ దినేష్, లబ్దిదారులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లాలో త్రాగునీటి సమస్యను, విద్యుత్ సమస్యను, వెంటనే పరిష్కరించాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి.ఆర్.టి.యు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్. కృష్ణయ్య.....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా లో మంచి నీటి సమస్య ను మరియు విద్యుత్ సమస్య పరిష్కారం చేయాలనీ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా బి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య అన్నారు.. జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ జిల్లాలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో,విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో గోరంగా విఫలమయ్యారని విమర్శించారు. జిల్లాలో ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు రాక, త్రాగడానికి నీళ్లు లేక, తీవ్రమైన ఎండలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో, కెసిఆర్ గారి నాయకత్వంలో ఒక్కరోజు కూడా తాగినీటి సమస్య రాలేదని గుర్తు చేశారు. జిల్లాలో విద్యుత్ కోతలు విపరీతంగా పెరిగాయని, సకాలంలో విద్యుత్తు సరఫరా లేక, అంతరాయం జరుగుతూ, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ గారి నాయకత్వంలో, ఒక్క నిమిషం కూడా విద్యుత్తు అంతరాయం జరగలేదని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డి , రాష్ట్ర శాసనసభాపతి. గడ్డం ప్రసాద్ కుమార్. ఇద్దరు పెద్ద నాయకుల ప్రాతినిధ్యం, ఉన్నప్పటికీ జిల్లాలో ఉన్న ఒక్క సమస్య గూడ పరిష్కారం కావడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్నదనీ, జిల్లా ను అభివృద్ధి చేయడం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ మున్సిపాలిటీ లో గూడ, తీవ్ర మంచి నీటి హెద్దది ఉందని, వెంటనే మంచి నీటి సమస్యను పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. లేనిచో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు, చేపడుతమని హెచ్చరిచారు

# ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

### ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని
### పరిశుభ్రం చేసి విక్రయించాలి
### నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు
### ధరతో కొనుగోలు చేస్తాం
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





సత్యమేవ జయతే:మెదక్ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, తూకంలో అవకతవకలకు పాల్పడితే సహించేదిలేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. గురువారం మెదక్ మండలం పాతూర్ గ్రామంలో ఐకెపి ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా పరిశుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. జిల్లాలో రబీ సీజన్ కు గాను 480 కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచామని రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచుకుని తేమ శాతం 17 ఉండేలా చూసుకుని విక్రయించినయేడల మద్దతు ధర లభిస్తుందని సూచించారు. తక్కువ టైంలోనే ధాన్యం ప్యాడీ క్లీనర్స్ ద్వారా శుభ్రం చేయవచ్చని క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకోవడం జరిగిందని రైతులు ఇట్టి విషయాన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యాన్ని శుభ్రపరుచుకోవాలి అన్నారు.ప్రభుత్వంహగ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు . రూ.2320లిసాధారణ రకానికి రూ.2300లి నిర్ణయించినందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఐకెపి కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ నగేష్ డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ప్యాడి క్లీనర్ మిషన్లో వడ్లు పోసి శుభ్రపరిచారు.వారి వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల సంక్షేమ ప్రభుత్వం

### 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా
### అందించడమే లక్ష్యం
### పేదోడు కడుపు నిండా భోజనం చేయాలన్నదే
### తమ సంకల్పం
### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
### బాలనగర్ లో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభం
### గిరిజన కుటుంబాలతో కలిసి సహాపంక్తి భోజనం





మాది పేదల సంక్షేమ ప్రభుత్వమని, రైతులకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు.పేదోడు కడుపు నిండా భోజనం చేయాలన్నదే తమ సంకల్పమన్నారు. గురువారం మెదక్ మండలం బాలానగర్ గ్రామంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంబించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం అమలు తీరు తెలుసుకెందుకు గిరిజన కుటుంబికులైన లబ్ధిదారుడు కట్రోత్ శివ ఇంట్లో సహాపంక్తి భోజనం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మా ప్రభుత్వం పేదల ప్రభుత్వంని పేదల కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.అభివృద్ధి లో మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు.భవిష్యత్ లో విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సి శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, జిల్లా నాయకులు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, బొల్లారం రమేష్, నాగరాజు, అనిల్, శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

### వికారాబాద్ మున్సిపల్ అధికారులు....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ తేదీ 26.03.2025 ప్రకారం వికారాబాద్ పట్టణంలోని పలు హొటల్స్, బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తేదీ.10.04.2025 రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని,కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వికారాబాద్ పట్టణంలోని వెంగమాంబ హొటల్ నుండి రూ.1000/- మదీనా హొటల్ నుండి 1000/- షాదాబ్ హొటల్ నుండి 1000/- కింగ్స్ రెస్టారెంట్ కు 2000/- , గోల్డెన్ హొటల్ కు 1000/- జైకా హొటల్ 500/- మొత్తం రూ.7,000/- జరిమానా విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని,ప్రమాదకరమైన ఫుడ్ కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హొటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు.ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని,అమ్మవద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, ఏసుదాసు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్,వినోద్ కుమార్,చిన్నయ్య,రాజు,ఆశయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

సత్యమేవ జయతే



## భారీ వర్షానికి దెబ్బతిన్న ఇండ్లు పంట పొలాలు,అంధకారంలో గ్రామాలు



సత్యమేవజయతేబినారాయణఖేడ్ఈరోజు కురిసిన వర్షానికి వందల ఎకరాలు పంట దెబ్బ తినడం జరిగింది అలాగే కంగ్టి మండలం నాగన్ పల్లి గ్రామంలో గాలి భీభత్సానికి రేకుల షెడ్డు ఎగరడం జరిగింది. నారాయణఖేడ్ పట్టణంలో విద్యుత్ స్తంభాలు నేలకూలడం జరిగింది. పిప్రి ఫీడర్ లోని జుజాల్ పూర్,జగన్నాథ్పూర్,బాణాపూర్ ,పిప్రి గ్రామాలు అంధకారలో ఉన్నాయి.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ సర్క్యుట్..



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ కలెక్టర్ షార్ట్ సర్క్యుట్ చోటు చేసుకుంది గురువారం సాయంత్రం ఒక్క రూమ్ లో ఒక్క సరిగా మంటలు చెలరేగి నాయి వికారాబాద్ కలెక్టర్ మొత్తం పొగ మంచు తో ని డిపోయింది. ఆ సమయం లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి క్ జైన్ అదనపు కలెక్టర్ అధికారులు అక్కడ ఉండి పరిశీలిచారువికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షార్ట్ సర్క్యుట్...సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ కలెక్టర్ షార్ట్ సర్క్యుట్ చోటు చేసుకుంది గురువారం సాయంత్రం ఒక్క రూమ్ లో ఒక్క సరిగా మంటలు చెలరేగి నాయి వికారాబాద్ కలెక్టర్ మొత్తం పొగ మంచు తో ని డిపోయింది. ఆ సమయం లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి క్ జైన్ అదనపు కలెక్టర్ అధికారులు అక్కడ ఉండి పరిశీలిచారు

## మాతా శిశు ఆసుపత్రిలో పసిపాప వైద్యం,విషయం లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చట్ట పరం అయినా చర్యలు తీసుకోవాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా కెవిపిఎస్,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాండూర్ లో పసికందు వైద్యం చేయడం లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో డీవో సందీప్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కెవీపీఎస్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,ఎస్ సి,ఎస్ టీ బీసీ మైనార్టీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ తాండూరు పట్టణంలో చిన్న మాత శిశు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే పసికందు చనిపోయిందని,అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్న పిల్లలకు,పేద ప్రజలకు సరైన వైద్యం చేయడం లేదు,పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రికి,చిన్న చిన్న రోగాలు వస్తే కూడా హైదరాబాదులోని గాంధీ ఉస్మానియా హాస్పిటల్ పంపిస్తున్నారు,ప్రభుత్వ ఆసుపత్రు లలో మెరుగైన వైద్యం అందించాలని,అదేవిధంగా జిల్లా కలెక్టర్ గారు. ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి ని సదర్శించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమం లో కే ఎన్ పి ఎస్ లక్ష్మప్ప,పూలే, అంబేద్కర్ సంఘం నాయకులు రఘుపతి, కెవిపిఎస్ నాయకులు నర్సిలు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రఫీద్ వివాహానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు జనార్దన్ సార్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, మాజీ ఎంపీటీసీలు సామెల్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, నారాయణ, గుర్రం శీను, నరసింహులు,కుమార్, గౌస్, ఘుడు, కరణం రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భయ విమోచన దినోత్సవం విజయవంతం చేద్దాం...


## అతిక్ రెహమాన్ చేతుల మీదగా వాల్ పోస్టర్లు స్వేరో నాయకులు విడుదల



జోగులాంబ గద్వాల (సత్యమేవ జయతే)
భీమ్ దిక్ష ముగింపుకు వేలాదిగా తరలిదాం ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని సీనియర్ స్వేరో %ం% ఆర్ఎస్పీ ఫాలోవర్స్, గద్వాల స్వేరో అధ్యక్షులు దేవన్న, ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, అతిక్ రెహమాన్ అల్లపాడు గోపాల్ రెడ్డి, గాజుల కృష్ణరెడ్డి, సుధాకర్, పిలుపునిచ్చారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి స్వేరోస్ విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం నిరంతరం విచ్చేస్తున్నారని వారు పేర్కొన్నారు. భీమ్ దీక్ష ముగింపు సభలో భాగంగా భయ విమోచన దినోత్సవం కార్యక్రమం ఉంటుందని వారన్నారు. భయ నిర్మూలన జరిగితేనే అనగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని వారి సందర్భంగా అన్నారు. తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సమావేశానికి భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి స్వేరో నాయకులు హాజరవుతున్నారని మండల కేంద్రం నుంచి భారీగా తరలిరావాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి, ఎంపీ

సత్యమేవజయతేబితెలంగాణజోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి దామోదరరాజనర్సింహ,
జహీరా బాద్ ఎంపీ సురేష్ శెట్కార్
ఈ సందర్భంగా మంత్రి ఎంపీ గార్లు మాట్లాడుతూ రైతుకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం ను పండగ గా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.సింగూరు లిఫ్టు ప్రాజెక్టు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నాం.170 కోట్లతో సింగూరు కాలువలకు సీసీ లైనింగ్ పనులను చేపడుతున్నాం.
అందోల్ నియోజక వర్గం లో ఫార్మా కాలేజ్ , హాస్పిటల్ ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.
త్వరలో ఫార్మా పిజి కాలేజీని ఏర్పాటు చేస్తున్నాం. సుల్తాన్పూర్ జేఎన్టీయూ త్వరలో విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందబోతుంది. చౌటకూర్ మండలానికి పీహెచ్సీ, ఆంబులెన్స్, పోలీస్ స్టేషన్, కేజీవిబి,పాఠశాలను మంజూరు చేస్తాం.సింగూరును టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం
నర్సింగ్ కాలేజ్, హాస్పిటల్, ట్రామా సెంటర్, 30 పడకల హాస్పిటలను మంజూరు త్వరలో మంజూరు చేస్తున్నాం.అందోల్ నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం.వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించాలి. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించాలి. అవి ఇక్కడ అమలు చేయాలి
సంగారెడ్డి జిల్లా లోని మిగిలిన నియోజక వర్గాల్లో ఆత్మ కమిటీలను త్వరలో నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ తిమ్మ రెడ్డి గారి మల్లారెడ్డి, 23 మంది సభ్యులు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

సత్యమేవజయతేబినారాయణఖేడ్భారతీయ జనతాపార్టీ విజయాల్లో కార్యకర్తలే వెన్నెముక లాంటి వారు సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలు మరువలేనివని బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ అన్నారు నారాయణఖేడ్ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందోల్ దశరథ్,మున్సిపల్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన బీజేపీ 45వ వ్యవస్థాపక వారోత్సవాలలో భాగంగా నారాయణఖేడ్ మండల కమిటీ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఏప్రిల్ 14నా అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరపాలని,గావ్ చలో అభియాన్ లో భాగంగా గ్రామంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ఈ పది సంవత్సరాల కాలంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరూ బీజేపీ సుపరిపాలనను ప్రజలకు వివరించాలని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుతున్నారని . ఇటీవల పార్టీ సాధించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. దేశ పురోగతికి వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సమాజ సర్వతోముఖాభివృద్ధి దిశగా బీజేపీ ప్రభుత్వం సేవ చేస్తోందని తెలిపారు. దేశ ప్రజల రక్షణే లక్ష్యంగా, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న నరేంద్రమోదీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో కాషాయజెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు.గ్రామాల అభివృద్ధి కూడా కేంద్రం నిధులతోనే నడుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం కూడా కేంద్రమే ఉస్తుందని అన్నారు.తెలంగాణలో కూడా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు ఎంబారి విఠల్, సిద్దయ్య స్వామి, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్, అశోక్,అశోక్ గౌడ్ వెంకటేష్, నవీన్,కానికేందర్,విష్ణు రెడ్డి, యువమోర్చ మండల అధ్యక్షులు భూంరాజ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతేబినాగల్ గిద్ద నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండల్ కరస్ గుత్తి గ్రామానికి చెందిన యువనేత రోహన్ జన్మదిన సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో వారి సోదరుడు ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ లు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, నారాయణ రెడ్డి, చంద్రశేఖర్, నాగసెట్టి,కొండల్ రెడ్డి, భీమశంకర్ రెడ్డి, నారాయణ తదితరులు కలరు

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్ కుమారుని నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశం, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, యువ నాయకులు చింటూ నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# మార్కెట్లపై ట్రంప్ పంజా

రాజ్యాంగ పరమైన ప్రక్రియకు విరుద్ధంగా గవర్నర్లు తమ బిల్లులను ఆమోదించకుండా విపరీతంగా కాలయాపన చేస్తున్నారని తమిళనాడు కేరళ, పంజాబ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గతంలో సుప్రీం కోర్టు ముందు మొరపెట్టుకున్న సంగతి తెలిసిందే. తమిళనాడు శాసనసభ గవర్నర్ ఆమోదం కోసం పంపిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఎలాంటి పరిశీలన చేయకుండా మూడేళ్లుగా తన వద్దే అట్టే పెట్టుకోవడంపై గతంలో సుప్రీం కోర్టు ఆక్షేపించడం కూడా జరిగింది.అయినా గవర్నర్ వైఖరిలో మార్పురావడం లేదు. ఈసారి 10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాలన్న సాకుతో తమిళనాడు గవర్నర్ తన వద్దే పెండింగ్‌లో పెట్టుకోవడం సుప్రీం కోర్టు ముందుకు విచారణ వచ్చింది.

ఈసారి సుప్రీం కోర్టు ధర్మాసనం మళ్లీ గవర్నర్‌కు తన రాజ్యాంగ పరిధి, బాధ్యతలు ఎంతవరకో గుర్తు చేసింది. అంతేకాదు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు శాశ్వతంగా తమ వద్ద ఉంచుకోలేరని పరోక్షంగా హెచ్చరించింది. కీలక బిల్లులకు సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచడం చట్టవిరుద్ధమంటూ మంగళవారం ( ఏప్రిల్ 8) తీర్పు ఇచ్చింది. ఏకంగా 10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాలన్న గవర్నర్ చర్య ఏక పక్షమేకాక, చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్‌కు కొన్ని అధికారాలు, అవకాశాలు ఉంటాయి. శాసనసభ పంపిన బిల్లుకు ఆమోదం తెల్పడం, అభ్యంతరాలుంటే పెండింగ్‌లో పెట్టడం, ఆ అభ్యంతరాలను శాసనసభకు తెలియజేస్తూ తిరిగి వెనక్కు పంపడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపడం వంటివి గవర్నర్ ప్రధాన బాధ్యతలు.

ఇవేవీ సక్రమంగా నిర్వర్తించకుండా తన వద్దనే అట్టేపెట్టుకోవడం రాజ్యాంగ రాద్ధాంతానికి దారి తీస్తుంది. అది ఎవరికీ మంచిదికాదు. ఇదే అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు విడమరిచి చెప్పింది. గవర్నర్ బిల్లును పునః పరిశీలనకు వెనక్కి పంపాక, తిరిగి అసెంబ్లీ ఆమోదించిన తర్వాత, రెండోసారి ఆ బిల్లులను రాష్ట్రపతి సిఫార్సు కోసం గవర్నర్ పంపకూడదని, అలా చేస్తే చట్టవిరుద్ధమవుతుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

అంతేకాదు అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టుగానే పరిగణించాలని గుర్తుచేసింది. ఒకవేళ రాష్ట్రపతికి నివేదించాలనుకుంటే నెలరోజుల్లోపే గవర్నర్ దానిపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు సూచించింది. రాష్ట్రపతికి సిఫార్సు అవసరం లేదనుకుంటే మూడు నెలల్లోపే బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని, అంతేకానీ శాశ్వతంగా వాటిని తమ వద్ద ఉంచుకోలేరని సుప్రీం కోర్టు తన తీర్పులో పేర్కొంది.

రాజ్యాంగానికి, ప్రభుత్వ విధానాలకు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలకు విరుద్ధంగా ఉందని భావిస్తే ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వు చేయవచ్చు. ఇంత స్పష్టంగా గవర్నర్ బాధ్యతల గురించి సుప్రీం కోర్టు ప్రస్తావించడం ఇదే మొదటిసారి. ఇది ఒక్క తమిళనాడు గవర్నర్‌కే అని అనుకోరాదు. రాజ్యాంగ విధులను విస్మరించిన గవర్నర్లు ఎవరైతే ఉంటారో వారందరికీ ఇది కనువిప్పు అవుతుంది. దీన్ని బట్టి శాసనసభ తీర్మానమే పైచేయి అవుతుంది తప్ప గవర్నర్ నిర్ణయం కాదు. గవర్నర్ పాత్ర మొక్కుబడే తప్ప శాసనసభను శాసించే పరిస్థితి ఉండదు. ఇక్కడ తమిళనాడు గవర్నర్ తన వద్దకు వచ్చిన 10 బిల్లుల గురించి ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తన వద్దే ఉంచుకున్నారని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ను ఆశ్రయించడంతోనే గవర్నర్ వైఖరి బయటపడింది. ఇప్పుడే గత కొంతకాలంగా తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్ రవికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందన్న సంగతి సుప్రీం కోర్టు ఇది వరకే గ్రహించింది.తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య విభేదాలు తలెత్తి ప్రతిష్టంభన ఏర్పడగా సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని గట్టిగా మందలించింది.అంతేకాదు తమిళనాడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కూడా వివాదాలకు దారి తీసింది. ప్రభుత్వం అందజేసిన ప్రసంగం చదవకుండా గవర్నర్ స్వంతంగా ప్రసంగించారని ముఖ్యమంత్రి స్టాలిన్, మంత్రిమండలి ధ్వజమెత్తిన సంఘటన ఇంకా ఎవరూ మర్చిపోలేదు. అలాగే జాతీయ గీతం ఆలపించకుండా ద్రవిడ సంప్రదాయ గీతాన్ని ఆలపించారని గవర్నర్ కోపంతో సభనుంచి అర్ధంతరంగా నిష్క్రమించడం గవర్నర్ దుందుడుకు చర్యగా విమర్శలకు దారితీసింది.

# తల్లిదండ్రుల మధ్య నలిగిపోతున్న బాల్యం



పిల్లలతో తల్లిదండ్రుల జీవనమే ఓ కుటుంబం. బిడ్డ జన్మించగానే తండ్రి వచ్చి ఆ శిశువును చేతుల్లోకి తీసుకొని, ప్రేమగా గుండెల్లో పొదుపుకోవడం%‰% ముద్దూ మరి పెం తీర్చుకోవడం సర్వసాధారణం. ఈ నులివెచ్చటి స్పర్శతో పితృభావనలు ఉప్పొంగుతాయి. ఆప్యాయత, అనురాగపరంగానే కాదు, శాస్త్రీయంగానూ దీనివల్ల అటు తండ్రికి, ఇటు బిడ్డకు ప్రయోజనం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మాటలకందని అలౌకిక స్పర్శభాషతో తల్లిదండ్రులు పిల్లల మధ్య బంధాలు బలపడుతాయి. పిల్లల భావోద్వేగాన్ని కట్టిపడేయడంలో తండ్రి, ప్రేమతో లాలించడంలో తల్లి వెరసి పిల్లల ఉన్నతమైన భవిష్యత్తుకు దారులు పరుచుకుంటాయి. బాధ్యతగా పెంచడంలోనూ, నడవడిక నేర్పడంలోనూ నాన్న పాత్ర ఎనలేనిది. తాను ఎంత కష్టపడినా ఫర్వాలేదు కానీ, తన పిల్లలు సంతోషంగా పెరగాలని ప్రతి తండ్రి కోరుకుంటాడు. భారతీయ సమాజంలో తల్లికి ఏ స్థానం ఉందో, తండ్రికి అంతే ప్రాధాన్యం ఉంది. పిల్లలను కనడమే కాదు, వారి తలరాతనూ తీర్చిదిద్దే శక్తి తల్లిదండ్రులకు ఉంది. పసిబిడ్డలకు ఉగ్గుపాలు పట్టించడం దగ్గర్నుంచీ వారికి నడక, నడత, మాటలు, ఆటపాటలు నేర్పించే తొలి గురువులు అమ్మానాన్నలు. బడికి వెళ్లే వయసులో ఎవరైనా తిట్టినా, కొట్టినా బుంగమూతి పెట్టుకుని ఇంటికి వచ్చాక చెప్పుకొనేది తల్లిదండ్రులకే. అలాంటి తల్లిదండ్రుల మధ్య పొరపచ్చలు ఏర్పడటంతో పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది.ఒకరికొకరు గౌరవం, బాధ్యతను కలిగి వుండటం కుటుంబం నేర్పిస్తుంది.

కుటుంబం ద్వారా ఏర్పడిన పునాది పిల్లల భవిష్యత్తులో విజయాలపై ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులుగా పిల్లలకు జీవితంలో ఉత్తమమైన జీవనాన్ని అందించాలని తపన పడుతుంటారు. 1980లలో ఐక్యరాజ్యసమితి కుటుంబానికి సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టడం ప్రారంభించింది. కుటుంబ సమస్యలు, అవసరాలు తీర్చడానికి సమర్థ వంతమైన మార్గాల గురించి 29 మే 1985 నాటి 1985/29 తీర్మానంలో, కౌన్సిల్ తన నలభై మొదటి సెషన్ తాత్కాలిక ఎజెండాలో 'అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు' అనే అంశాన్ని చేర్చడానికి జనరల్ అసెంబ్లీని ఆహ్వానించింది. ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజాభిప్రాయం పట్ల నిర్దేశింపబడిన సమస్యలపై ప్రపంచ అవగాహనను అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించాలని సెక్రటరీ జనరల్‌ను అభ్యర్థించడంతో అంతర్జాతీయ స్థాయిలో కుటుంబ వ్యవస్థకు గుర్తింపు లభించింది.దీంతో ప్రతి ఏటా మే 15న 'అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన జీవన ప్రమాణాలు, సామాజిక పురోగతిని ఆశిస్తున్నప్పటికీ తల్లిదండ్రుల మధ్య ఏర్పడుతున్న భేదాభిప్రాయాలు కుటుంబ విచ్ఛిన్నతికి కారణమవుతున్నాయి. దీంతో బాల్యం చిగురుటాకులా వణికిపోతోంది.

అమ్మానాన్నలు రోజూ దెబ్బలాడుకుంటూనే ఉంటారు. నాన్నకున్న దురలవాట్లు అందుకు కారణం. దీంతో పిల్లలు చదువు మీద దృష్టి నిలపలేకపోతున్నారు. ఒక్కోసారి ఆత్మహత్యా ప్రయత్నాలకు వెనుకాడటం లేదు. తల్లిదండ్రులు పోట్లాడుకునే సమయంలో తమ కదలికలను కన్నబిడ్డలు సునిశితంగా గమనిస్తున్నారని మరచిపోతున్నారు. కుటుంబంలో మనస్పర్ధలు సాధారణమైనప్పటికీ, బడికి వెళ్లొచ్చిన పిల్లలకు చికాకు తెప్పించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్కడ ఎవరు గెలిచినా ఇద్దరి మధ్య చిన్నారులు నలిగిపోతున్నారు. సంసార జీవితంలో సర్దుకుపోలేక కొంతమంది దంపతులు విడిపోయేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ తరహా కేసులు ఏటా 20 శాతం మేరకు జరుగుతున్నాయి. ఆర్థిక స్వేచ్ఛతో తాము ఒంటరిగా జీవించగలమనే ధైర్యంతో విడాకులు పొందేందుకు సంసిద్ధులవుతున్నారు. వారి దాంపత్యానికి గుర్తుగా భూమ్మీదకు వచ్చిన కన్నబిడ్డలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనే సున్నితమైన అంశాన్ని మరచిపోతున్నారు. తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరి పెంపకంలో ఉండే పిల్లలైనా అభద్రతా భావంతో పెరుగుతున్నారు. ప్రేమ, ఆప్యాయతలకు దూరమైన వారు ఇతర ఆకర్షణలు, ప్రలోభాలకు గురవుతున్నారు.తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేని చాలామంది పిల్లలు వీధులు, పాఠశాల గదుల్లో గొడవలు, రహదారులపై కొట్లాటలు, విందు, వినోదాల పేరిట తప్పటడుగులు, మాదకద్రవ్యాల వినియోగం నుంచి వీధి పోరాటాల వరకూ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు.'అమ్మా%‰% నువ్వెక్కడున్నా త్వరగా రా. నువ్వు వెళ్లినప్పటి నుంచి నాన్న ఇటువైపు రాలేదు. మమ్మల్ని పట్టించుకోవడం లేదు' అంటూ చిన్నారుల ఆర్తనాదాలు తరచుగా ఎక్కడినుండో వినిపిస్తూనే ఉన్నాయి. తల్లి ఇల్లు వదిలివెళ్లిన రోజు నుంచి తండ్రి ఇంటికి రాకపోవడంతో బిక్కుబిక్కుమంటున్న పిల్లలు సభ్యసమాజంలో ఎంతోమంది కనిపిస్తున్నారు. 'అన్నం అడిగితే అమ్మ కొడుతోంది. వేళకు అన్నం పెట్టదు. ఒక్కోసారి నేను తింటుంటే పళ్లెం లాక్కొని విసిరేస్తుంది' అంటూ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్న పిల్లలు కూడా ఉంటున్నారు. పిల్లలపై మమకారం చూపించకపోవడానికి నాన్న చెడు అలవాట్లు తల్లి మనస్సు మారడానికి కారణమవుతోంది.

మద్యానికి బానిసైన తండ్రులు కన్న కూతుర్ని అమ్మేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనారోగ్యం, దుర్భర దారిద్ర్యంతో తల్లి మరణించడంతో అమ్మలేని పిల్లల జీవితాలు తెగిన గాలిపటాలవుతున్నాయి. ఇక పెంపుడు తల్లిదండ్రులు పెడుతున్న హింసలు చెప్పనలవికానివి. ఏకంగా కన్నతండ్రి లైంగిక వేధింపులకు గురిచేశాడని ప్రముఖ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ తన బాల్యాన్ని గుర్తు చేసుకోగా, తండ్రి లైంగిక వేధింపులు భరించలేక, మంచం కింద దాక్కొన్న సందర్భాలున్నాయని ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మాలివాల్ కూడా తన చేదు అనుభవాన్ని వివరించడం వెనుక ఉత్తమ మహిళలుగా ఎదిగిన వారు ఎంతటి మానసిక క్షోభకు గురయ్యారో అర్థమవుతోంది. ఆలోచించే శక్తి, తెలివితేటలు ఉన్న మనుషులు తమ కడుపున పుట్టిన బిడ్డల్ని చంపి ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగాయి.కన్నవారి చేతుల్లో హత్యకు గురవుతున్న వారిల ఐదేళ్లలోపు పిల్లలు ఎక్కువగా ఉంటున్నారని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసెన్ అధ్యయనంలో తేలింది. ఆసియా, మధ్య ప్రాచ్యదేశాలలో ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను తమ ఆస్తిగా భావిస్తుండడం వల్ల, వారిపై సర్వహక్కులు తమకే ఉన్నాయన్న మానసిక స్థితి తమ పిల్లలను చంపడానికి కారణమవుతోందని తరుణీ స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. కన్నవారి ఆప్యాయత మధ్య పెరిగే బాల్యం ఆత్మవిశ్వాసంతో ఎదుగుతుందని తల్లిదండ్రులు తెలుసుకొని పిల్లలు ఒంటరితనానికి గురికాకుండా చూడాలి. తల్లిదండ్రుల గొడవల్లోంచి అధిగమించి బయటపడటం గురించి ఆలోచించే మానసిక స్థయిర్యాన్ని అందివ్వాలి. మానసికంగా, ఆర్థికంగా స్థిరపడటానికి ప్రయత్నించేలా తీర్చిదిద్ది, సమాజంలో నిలబడగలిగేందుకు గట్టి పునాదిని వేయాలి.

# పేదలపై భరించలేని గ్యాస్‌బండ భారం



గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఉన్నట్టుండి ఏప్రిల్ 8 నుంచి రూ. 50 చొప్పున పెంచి వెంటనే అమలులోకి తెచ్చింది. దీని వలన దేశంలో 32.85 కోట్ల గృహ వినియోగదారులైన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడింది. సిలిండర్ ధరను కడపటిసారి 2024లో పెంచారు. దాంతో పాటు పెట్రోలు, డీజిల్ ధరల భారం ప్రజలపై పడకుండా చమురు కంపెనీలే భరిస్తాయని లీటరుకు రెండు రూపాయలు పెంచింది. మండుతున్న వేసవిలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలకు తోడు గ్యాస్ సిలిండర్ ధర పెరగడంతో మూల్గే నక్కపై తాటిపండు పడినట్లయింది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ హైదరాబాదులో రూ. 855 ఉండగా అది నేటి నుంచి రూ. 905 కానుంది. ముడిచమురు ధర తగ్గినా దేశంలో చమురు ఉత్పత్తుల ధరలను ఆయిల్ కంపెనీలు తగ్గించడం లేదు.

దీనికి ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదు. వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల బడుగులపై పిడుగు పడినంత భారం పడుతుందనడంలో అతిశయోక్తి లేదు. గ్యాస్ వినియోగంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలు ఈ ఇంధనాన్నే ఎక్కువగా వాడుతున్నారు. ఇందుకు చవకగా లభించడం, ఆదా కావడం ముఖ్య కారణం. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం సిలిండర్ పై రూ. 50లు పెంచి పేద ప్రజల ఆశలను కరిగించేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడిదారులు గ్యాస్ సిలిండర్లపై ధరలు పెంచాలని మోడీ ప్రభుత్వంపై గత కొంతకాలం నుండి ఒత్తిడి చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల వరకు ఎన్నికలు లేనందున కార్పొరేట్లకు తలవొగ్గి దేశజనాభాలో నాలుగో వంతు పేద మధ్యతరగతి ప్రజలపై ఒకేసారి రూ. 50 లు పెంచడానికి పూనుకున్నది. ఈ పెరుగుదల వలన కేంద్ర ప్రభుత్వానికి రూ. 36 వేల కోట్లు అదనంగా రాబట్టుకుంటుంది.

దీన్ని అన్ని వర్గాలు ఖండిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 1,42,72,200. అందులో 42.90 లక్షల మందికి ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500కే సిలిండర్‌ను పంపిణీ చేస్తున్నది. ధరలు ఎంత పెరిగినా ఆయా లబ్ధిదారులకు ప్రభుత్వం అదే ధరకు సిలిండరును సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 21 కోట్ల ప్రతినెల అదనం భారం పడుతుంది. మహాలక్ష్మిలబ్ధిదారులు కాకుండా మిగిలిన వినియోగదారులు 99,82,200 మంది ఉన్నారు. వారికి ఎలాంటి రాయితీ లేనందున ఒక్కొక్క సిలిండర్‌పై రూ. 50లు చొప్పున వారు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ప్రతినెల రూ. 50 కోట్ల భారం మోడీ ప్రభుత్వం మోపింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై కలిపి ప్రతి నెల రూ. 71 కోట్లకు పైగా భారం పడుతుంది. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు కూడా రూ. 50 లు చెల్లించాల్సి ఉంటుందని వారు ప్రస్తుతం రూ. 503 నుంచి రూ. 553 కు పెరిగింది.

పంపిణీ కేంద్రాలనుంచి దూరాన్ని బట్టి రవాణా చార్జీలను పరిగణనలోనికి తీసుకుంటే పలు జిల్లా కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో ఇంకాస్త ఎక్కువ ధర పడుతుంది. ఉదాహరణకు నల్లగొండలో సిలిండర్ ధర రూ. 877 ఉండగా అది ఇప్పుడు రూ. 927 కు చేరింది. విజయవాడలో సిలిండర్ ధర రూ. 825.50 నుంచి రూ. 875.50 కి పెరిగింది. ఇప్పటికే దేశంలో పెరుగుతున్న రోజువారీ నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోతుంటే.. పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ధరలను పెంచుతున్న మోడీ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఎదురైన నష్టాలను పూడ్చుకోవటంలో భాగంగా ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక, వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడీ సర్కారు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# హెల్మెట్ వాడకపోతే జరిమానా బాదుడు..

# కొనుగోలు సమయంలో ఈ టిప్స్ మస్ట్



భారతదేశంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు. అయితే ముఖ్యంగా బైక్ ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో హెల్మెట్ వాడకాన్ని దేశంలో తప్పనిసరి చేశారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం హెల్మెట్ కొనే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.

ప్రస్తుత రోజుల్లో బైక్ నడిపే వారికి హెల్మెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. చాలా మంది తమ వాహనాలను హెల్మెట్ లేకుండా నడుపుతున్నప్పటికీ నిబంధనల ప్రకారం దానిని ధరించడం తప్పనిసరి. అయితే హెల్మెట్ కొనుగోలు చేసే సమయంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీకు సరిగ్గా సరిపోయే హెల్మెట్‌ను ధరిస్తే మీ రైడ్‌ను మీరు అంత ఆశ్వాదించగలరు. మీరు ధరించే హెల్మెట్ సౌకర్యంగా లేకపోతే బైక్ రైడ్ అంటేనే చిరాకు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో హెల్మెట్ కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తపై ఓ లుక్కేద్దాం.

భారతదేశం లాంటి దేశంలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు ఉండడం పరిపాటి. ఈ నేపథ్యంలో సరైన వెంటిలేషన్‌కు మద్దతు ఇచ్చే హెల్మెట్ కొనడం చాలా అవసరం. ముఖ్యంగా వేసవి కాలంలో హెల్మెట్ వెంటిలేషన్ లేకపోతే అది మరింత చిరాకు తెప్పిస్తుంది. అలాగే ముదురు రంగులు ఎక్కువ వేడిని గ్రహిస్తాయి కాబట్టి ప్రజలు నల్లటి హెల్మెట్ కొనకుండా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

**ఆకారం, పరిమాణం**

ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన తల ఆకారం, పరిమాణం ఉంటుంది. ఒకరి శరీర నిర్మాణాన్ని అర్థం చేసుకుని దానికి సరిపోయే హెల్మెట్ కొనడం చాలా ముఖ్యం. హెల్మెట్ వదులుగా ఉంటే అది డ్రైవర్‌కు అసౌకర్యంగా అనిపిస్తుంది. అలాగే వారి దృష్టికి కూడా ఆటంకం కలిగిస్తుంది. అల్టా హెల్మెట్ మరీ టైట్‌గా ఉంటే అది ఊపిరాడకుండా చేస్తుంది. అలాగే తల కదలికకు కూడా ఆటంకం కలిగిస్తుంది. సరిగ్గా అమర్చి ఉండే హెల్మెట్ ఎల్లప్పుడూ పెద్ద కదలికలను నిరోధిస్తుంది. అలాగే వారి చర్మం లేదా జుట్టును లాగినట్లు అనిపించదు.

హెల్మెట్లకు సంబంధించిన ముఖ్య ఉద్దేశ్యం డ్రైవర్ తలకు గాయాల నుంచి రక్షించడం. ఫలితంగా తల ఆకారం, పరిమాణానికి అనుగుణంగా హెల్మెట్‌ను బిగించడం చాలా ముఖ్యం. హెల్మెట్ బయటకు దొర్లుతుంటే అది వదులుగా ఉందని, డ్రైవర్‌కు అసౌకర్యాన్ని కలిగిస్తుందని అర్థం.

**విజర్**

హెల్మెట్ అతి ముఖ్యమైన భాగాలలో ఒకటి దాని విజర్. చాలా మంది దీనిని విస్మరించి స్టైలిష్ వైజర్ల కోసం వెళతారు. ఇది డ్రైవర్ దృష్టిని ప్రభావితం చేస్తుంది. విజర్ అనేది మీకు స్పష్టమైన దృష్టిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**ఐఎస్ఐ మార్క్**

అన్ని హెల్మెట్లు డ్రైవర్లకు గాయాల నుంచి భద్రత కల్పిస్తాయని చెప్పినప్పటికీ వాటి ఐఎస్ఐ గుర్తును కూడా తనిఖీ చేయడం ముఖ్యం. ఐఎస్ఐ గుర్తు ఉంటే, ఆ హెల్మెట్ సంస్థ నిర్వచించిన సంబంధిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నిర్ధారిస్తుంది.

# టీనేజర్ల భద్రతకు ఇన్‌స్టాగ్రామ్ కీలక చర్యలు.. ఇక ఆ అనుమతి తప్పనిసరి




ప్రస్తుత కాలంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్స్ ద్వారా సోషల్ మీడియా యాప్స్‌ను వాడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అయితే టీనేజర్లు ఈ సోషల్ మీడియా యాప్స్ విషయంలో ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో ప్రముఖ యాప్ ఇన్‌స్టాగ్రామ్ కీలక నిర్ణయం తీసుకుంది.

16 ఏళ్లలోపు ఉన్న ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు ఇకపై తల్లిదండ్రుల అనుమతి లేకుండా బోల్డ్ కంటెంట్ వీక్షించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా టీనేజర్ల కోసం భద్రతా చర్యలను విస్తృతం చేసే క్రమంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. 18 ఏళ్లలోపు వినియోగదారులకు భద్రతా చర్యలను ఫేస్‌బుక్, మెసెంజర్లకు విస్తరిస్తున్నట్లు కూడా పేర్కొంది. ముఖ్యంగా సోషల్ మీడియా యువకుల జీవితాలను తప్పుగా ప్రభావితం చేస్తుందనే ఆరోపణల నేపథ్యంలో ఇకపై తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించే అవకాశం ఇస్తామని మెటా గతేడాది సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ టీనేజ్ యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ తాజా అప్‌డేట్స్ మొదట యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలోని వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్‌లో ప్రపంచ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ మార్పుల ప్రకారం 16 ఏళ్లలోపు యువకులు తల్లిదండ్రులు అనుమతి ఇవ్వకపోతే ఇన్‌స్టాగ్రామ్ లైవ్ ఉపయోగించలేరు. అలాగే డైరెక్ట్ మెసేజ్‌లలో బోల్డ్ కంటెంట్ ఉంటే ఆ ఇమేజెస్‌ను బ్లర్ చేసే సదుపాయం ఫీచర్‌ను ఆఫ్ చేయడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి అవుతుంది. అలాగే మెటా తన ఫేస్‌బుక్, మెసెంజర్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా టీనేజ్ ఖాతా భద్రతలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది.

టీనేజ్‌లో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు ఇప్పటికే కొన్ని భద్రతా చర్యలు అందుబాటులో ఉన్నాయి. టీనేజర్ల ఖాతాలను డిఫాల్ట్‌గా ప్రైవేట్‌గా సెట్ చేయడం, అపరిచితుల నుంచి ప్రైవేట్ సందేశాలను బ్లాక్ చేయడం, ఫైట్ వీడియోలు వంటి సున్నితమైన కంటెంట్‌పై కఠినమైన పరిమితులు, 60 నిమిషాల తర్వాత యాప్ నుంచి నిష్క్రమించడానికి రిమైండర్లు, నిద్రవేళల్లో నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం వంటి భద్రతా చర్యలు ఇన్‌స్టాగ్రామ్ తీసుకుంటుంది. అలాగే ఫేస్‌బుక్, మెసెంజర్‌లోని టీనేజర్ ఖాతాలు అనుచితమైన కంటెంట్, అవాంఛిత పరిచయాన్ని పరిమితం చేయడానికి ఇలాంటి ఆటోమేటిక్ రక్షణలను అందిస్తాయి. సెప్టెంబర్‌లో ఈ చర్యలు మొదటగా తీసుకోవడం ప్రారంభించారు. ఇప్పటివరకు కనీసం 54 మిలియన్ల టీనేజర్ల ఖాతాలకు రక్షణ చర్యలు తీసుకున్నామని మెటా పేర్కొంది.

# ఎండలతో ఎలక్ట్రిక్ సైకిళ్లకు ప్రమాదమా..?



ప్రస్తుత కాలంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడడం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్స్ ద్వారా సోషల్ మీడియా యాప్స్‌ను వాడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అయితే టీనేజర్లు ఈ సోషల్ మీడియా యాప్స్ విషయంలో ఆసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో ప్రముఖ యాప్ ఇన్‌స్టాగ్రామ్ కీలక నిర్ణయం తీసుకుంది.

16 ఏళ్లలోపు ఉన్న ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు ఇకపై తల్లిదండ్రుల అనుమతి లేకుండా బోల్డ్ కంటెంట్ వీక్షించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా టీనేజర్ల కోసం భద్రతా చర్యలను విస్తృతం చేసే క్రమంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. 18 ఏళ్లలోపు వినియోగదారులకు భద్రతా చర్యలను ఫేస్‌బుక్, మెసెంజర్లకు విస్తరిస్తున్నట్లు కూడా పేర్కొంది. ముఖ్యంగా సోషల్ మీడియా యువకుల జీవితాలను తప్పుగా ప్రభావితం చేస్తుందనే ఆరోపణల నేపథ్యంలో ఇకపై తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించే అవకాశం ఇస్తామని మెటా గతేడాది సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ టీనేజ్ యూజర్లకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ తాజా అప్‌డేట్స్ మొదట యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలోని వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్‌లో ప్రపంచ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ మార్పుల ప్రకారం 16 ఏళ్లలోపు యువకులు తల్లిదండ్రులు అనుమతి ఇవ్వకపోతే ఇన్‌స్టాగ్రామ్ లైవ్ ఉపయోగించలేరు. అలాగే డైరెక్ట్ మెసేజ్‌లలో బోల్డ్ కంటెంట్ ఉంటే ఆ ఇమేజెస్‌ను బ్లర్ చేసే సదుపాయం ఫీచర్‌ను ఆఫ్ చేయడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి అవుతుంది. అలాగే మెటా తన ఫేస్‌బుక్, మెసెంజర్ ప్లాట్‌ఫామ్‌లకు కూడా టీనేజ్ ఖాతా భద్రతలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది. టీనేజ్‌లో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు ఇప్పటికే కొన్ని భద్రతా చర్యలు అందుబాటులో ఉన్నాయి. టీనేజర్ల ఖాతాలను డిఫాల్ట్‌గా ప్రైవేట్‌గా సెట్ చేయడం, అపరిచితుల నుంచి ప్రైవేట్ సందేశాలను బ్లాక్ చేయడం, ఫైట్ వీడియోలు వంటి సున్నితమైన కంటెంట్‌పై కఠినమైన పరిమితులు, 60 నిమిషాల తర్వాత యాప్ నుంచి నిష్క్రమించడానికి రిమైండర్లు, నిద్రవేళల్లో నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం వంటి భద్రతా చర్యలు ఇన్‌స్టాగ్రామ్ తీసుకుంటుంది. అలాగే ఫేస్‌బుక్, మెసెంజర్‌లోని టీనేజర్ ఖాతాలు అనుచితమైన కంటెంట్, అవాంఛిత పరిచయాన్ని పరిమితం చేయడానికి ఇలాంటి ఆటోమేటిక్ రక్షణలను అందిస్తాయి.

## ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా ఎదుగుతున్న పతంజలి!




స్వామి రామదేవ్, ఆచార్య బాలకృష్ణల నాయకత్వంలో పతంజలి ఆయుర్వేదం భారతీయ ఆయుర్వేదాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సహజ, సేంద్రీయ ఉత్పత్తులతో, విశ్వసనీయత, సరసమైన ధరలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఇ-కామర్స్, బలమైన పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రపంచ మార్కెట్లో పతంజలి విస్తరిస్తోంది. రైతులకు మద్దతుగా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న పతంజలి, ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెడుతోంది.

యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ.. పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.


**అమెరికా, బ్రిటన్‌లో కూడా..**

ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యామ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభంగా లభిస్తాయి.

పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీర సంరక్షణ ఉత్పత్తులు, మూలికా వస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది.

పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది. ఇది సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించేందుకు దోహద పడుతోంది.

## తగ్గేదిలే అంటున్న బంగారం, వెండి ధరలు.. తులం ధర ఎంత? ఇక కొనడం కష్టమేనా?



%+శీశ్రీన్రాతీఅవెవ ౹శీఝుఎ%: మళ్లీ బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో..

బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన పసిడి ధరలు నిన్నటి నుంచి రికార్డ్ సృష్టిస్తోంది. రూ.89 వేల వరకు వెళ్లిన తులం బంగారం ధర.. నిన్న ఉదయం ఏకంగా రూ.3000 వరకు ఎగాకి రూ.93,000 వరకు చేరుకుంది. ఇప్పుడు కూడా అదే రేంజ్‌లో కొనసాగుతోంది. నిన్నటి నుంచి భారీగా పెరుగూనే ఉంది. ప్రస్తుతం తులం బంగారం ధర రూ.93,390 వద్ద కొనసాగుతోంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. కానీ కొందరేమో రూ.56 వేలకు దిగి వస్తుందని చెబుతుండగా, మరి కొంత మంది నిపుణులు లక్ష మార్క్ దాటే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఏప్రిల్ 11వ తేదీన దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,760 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,540 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,390 వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే బంగార బాటలోనే పయనిస్తోంది. ఇది కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి ధర రూ.97,100 వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షకుపైనే ఉంది.

# షాన్‌దార్ ఢిల్లీ.. ఆర్‌సీబీపై ఘన విజయం









ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ దుమ్మురేపుతున్నది. ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ఓటమన్నది ఎరుగకుండా దూసుకెళుతున్నది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)ను ఢిల్లీ చిత్తుచిత్తుగా ఓడించింది. కుల్దీప్‌యాదవ్, విప్రాజ్ నిగమ్ స్పిన్ తంత్రంతో ఆర్‌సీబీ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. సాల్ట్, డేవిడ్ మినహా అందరూ విఫలమయ్యారు. లక్ష్యఛేదనలో 30 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన ఢిల్లీని 'లోకల్‌బాయ్' కేఎల్ రాహుల్ ఒంటిచేత్తో గెలిపించాడు. కొట్టిన పిండిల్లాంటి చిన్నస్వామిలో రాహుల్ అజేయ అర్ధసెంచరీతో జట్టుకు భారీ విజయాన్ని కట్టబెట్టాడు.ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అజేయ ప్రస్థానం కొనసాగుతున్నది. గురువారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై ఘన విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (20 బంతుల్లో 37 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆ జట్టును ఆదుకున్నారు. కుల్‌దీప్ యాదవ్ (2/17), విప్రాజ్ నిగమ్ (2/18) బెంగళూరును కట్టడిచేశారు. అనంతరం ఛేదనలో ఢిల్లీ ఆరంభంలోనే తడబాటుకు లోనై వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా కేఎల్ రాహుల్ ( 53 బంతుల్లో 93 నాటౌట్, 7ఫోర్లు, 6సిక్సులు) రాణించడంతో లక్ష్యాన్ని 17.5 ఓవర్లలో ఛేదించింది. స్టబ్స్(38) నాటౌట్‌గా నిలిచాడు. భువనేశ్వర్(2/26)కు రెండు వికెట్లు దక్కాయి. రాహుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

ఆరంభంలో సాల్ట్, ఆఖర్లో డేవిడ్ మెరుపులు లేకుంటే బెంగళూరు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. ఇన్నింగ్స్‌ను ఆరంభించిన వేగం చూస్తే మరో భారీ స్కోరు తప్పదేమో అనిపించింది. అక్షర్ రెండో ఓవర్లో కోహ్లీ బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుడితే అదే ఓవర్లో సాల్ట్.. 6, 4తో బాదుడుకు గేట్లెత్తాడు. స్టార్క్ 3వ ఓవర్ అయితే వార్ వన్ సైడే. ఆ ఓవర్లో సాల్ట్.. 6, 4, 4, 6, 4తో రెచ్చిపోవడంతో స్టార్క్‌ను ఆటాడుకున్నాడు. నోబాల్ బౌండరీతో కలుపుకుని స్టార్క్ ఓవర్లో ఏకంగా 30 పరుగులు వచ్చి చేరడంతో ఆర్‌సీబీ 3 ఓవర్లలోనే 53 పరుగులు చేసింది.

ఐపీఎల్‌లో ఇంత తక్కువ వ్యవధిలో ఫిఫ్టీ రన్స్ మార్కును అందుకోవడం బెంగళూరుకు ఇది రెండోసారి (మొదటిది 2011లో కొచ్చి టస్కర్స్‌పై). అయితే అక్షర్ 4 ఓవర్లో అనవసరపు పరుగుకు యత్నించిన సాల్ట్.. రనౌట్‌గా వెనుదిరిగాడు. అక్కడ్నుంచి ఆర్‌సీబీ గాడి తప్పింది. పడిక్కల్ (1).. ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో అక్షర్‌కు క్యాచ్ ఇవ్వగా విప్రాజ్ 7వ ఓవర్లో కోహ్లి.. స్టార్క్ చేతికి చిక్కాడు. ఢిల్లీ స్పిన్నర్లు కుల్‌దీప్, విప్రాజ్.. బెంగళూరును కట్టడిచేసి కీలక వికెట్లు పడగొట్టారు. లివింగ్‌స్టన్ (4), జితేశ్ (3)తో పాటు సారథి రజత్ పటీదార్ (25) కూడా నిరాశపరిచాడు. 15వ ఓవర్లో క్రీజులోకి వచ్చిన డేవిడ్.. తొలి 8 బంతుల్లో చేసినవి 4 పరుగులే. కానీ అక్షర్ 19వ ఓవర్లో 6, 4, 6తో రెచ్చిపోయిన అతడు.. ముకేశ్ వేసిన చివరి ఓవర్లోనూ రెండు సిక్సర్లు, ఓ బౌండరీతో 19 పరుగులు రాబట్టడంతో బెంగళూరు పోరాడగలిగే స్కోరును సాధించింది.

## క్యాపిటల్స్ తడబాటు

స్వల్ప ఛేదనలో క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ఆరంభం నుంచే తడబాటుకు లోనైంది. వరుస ఓవర్లలో ఆ జట్టు కీలక వికెట్లను కోల్పోయి ఛేదనను పీకలమీదకు తెచ్చుకుంది. ధయాల్ రెండో ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన డుప్లెసిస్ (2) మిడాఫ్‌లో పటీదార్‌కు క్యాచ్ ఇచ్చాడు. భువనేశ్వర్ వేసిన మరుసటి ఓవర్లో జేక్ ఫ్రేసర్ (7) సైతం అతడినే అనుసరించాడు. 5వ ఓవర్లో భువీ.. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అభిషేక్ పొరెల్ (7)నూ పెవిలియన్‌కు పంపాడు. కెప్టెన్ అక్షర్ (15) సైతం సుయాశ్ శర్మ 9వ ఓవర్లో లాంగాఫ్‌లో డేవిడ్ చేతికి చిక్కడంతో 58 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయింది.

## రాహుల్ విజృంభణ

బెంగళూరు బౌలర్లు విజృంభణతో సహచర బ్యాటర్లు పెవిలియన్‌కు చేరుతున్నా రాహుల్ మాత్రం క్రీజులో నిలబడ్డాడు. 5 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పటీదార్ క్యాచ్‌ను వదిలేయడంతో బతికిపోయిన రాహుల్.. అక్షర్, స్టబ్స్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. వీలుచిక్కినప్పుడల్లా బంతిని స్టాండ్స్‌లోకి పంపిస్తూ రన్‌రేట్ పడిపోకుండా జాగ్రత్తపడ్డ రాహుల్.. కృనాల్ 12వ ఓవర్లో స్లాగ్ స్వీప్‌తో సిక్సర్ బాది ఇన్నింగ్స్ గేర్ మార్చాడు.

వింగ్‌స్టన్ 13వ ఓవర్లోనూ 4, 6తో రెచ్చిపోయిన అతడు.. 37 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో స్టబ్స్ కూడా చెలరేగడంతో ఆర్‌సీబీ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. మధ్యలో వర్షం వచ్చి నా..రాహుల్, స్టబ్స్ బౌండరీలు బాదడంతో మరో 13 బంతులుండగానే ఢిల్లీ గెలుపు ఖరారైంది. వీరిద్దరు కలిసి ఐదో వికెట్‌కు 111 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పడం మ్యాచ్ గతిని మార్చేసింది.

సంక్షిప్త స్కోర్లు:

బెంగళూరు: 20 ఓవర్లలో 163/7 (సాల్ట్ 37, డేవిడ్ 37, కుల్‌దీప్ 2/17, విప్రాజ్ 2/18)ఢిల్లీ:17.5 ఓవర్లలో 169/4 (రాహుల్ 93 నాటౌట్, స్టబ్స్ 38 నాటౌట్, భువనేశ్వర్ 2/26, సుయాశ్ 1/25)



### పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 5 | 4 | 1 | 8 | 1.41 |
| ఢిల్లీ | 4 | 4 | 0 | 8 | 1.27 |
| బెంగళూరు | 5 | 3 | 2 | 6 | 0.53 |
| పంజాబ్ | 4 | 3 | 1 | 6 | 0.28 |
| లక్నో | 5 | 3 | 2 | 6 | 0.07 |
| కోల్‌కతా | 5 | 2 | 3 | 4 | -0.05 |
| రాజస్థాన్ | 5 | 2 | 3 | 4 | -0.73 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 5 | 1 | 4 | 2 | -0.88 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# ముంబై మారణహోమం సూత్రధారి

# రాణా సంగతి సరే.. మరి మిగతా నేరగాళ్ల మాటేంటి..?

ముంబై మారణహోమం మాస్టర్‌మైండ్ తహావుర్ రాణాను భారత్‌కు తిరిగి రప్పించడంలో భారత ప్రభుత్వం విజయం సాధించింది. ఇది ఏమాత్రం ఆషామాషీ వ్యవహారం కాదు. భారత్‌లో నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయే నేరగాళ్లను వెనక్కి రప్పించడం అనేక సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ఆయా దేశాలతో భారత్‌కు నేరస్తుల అప్పంగిత ఒప్పందాలతో పాటు సత్సంబంధాలు ఉండాలి.
ముంబై మారణహోమం సూత్రధారి రాణా సంగతి సరే.. మరి మిగతా నేరగాళ్ల మాటేంటి..?
ముంబై మారణహోమం మాస్టర్‌మైండ్ తహావుర్ రాణాను భారత్‌కు తిరిగి రప్పించడంలో భారత ప్రభుత్వం విజయం సాధించింది. ఇది ఏమాత్రం ఆషామాషీ వ్యవహారం కాదు. భారత్‌లో నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయే నేరగాళ్లను వెనక్కి రప్పించడం అనేక సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ఆయా దేశాలతో భారత్‌కు నేరస్తుల అప్పంగిత ఒప్పందాలతో పాటు సత్సంబంధాలు ఉండాలి. ఆ దేశాల్లోని న్యాయస్థానాలకు తగినన్ని సాక్ష్యాధారాలను సమర్పించాలి. ఈలోగా ఆ నేరగాడు ఆ దేశాన్ని విడిచి మరో దేశానికి పారిపోకుండా దౌత్య మార్గాల ద్వారా ప్రయత్నాలు చేయాలి. ఇంటర్‌పోల్ వంటి అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన నేరాభియోగ పత్రాలను సమర్పించి.. వారి ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయించాలి. ఇవన్నీ చేసినా సరే.. వెనక్కి తీసుకురావడం సాధ్యపడుతుందా అంటే అనుమానమే. ఇప్పుడు కరుడుగట్టిన ఉగ్రవాది, ముంబై మారణహోమం (26/11) సూత్రధారి తహావుర్ రాణా విషయంలో విజయం సాధించిన భారత ప్రభుత్వం ముందు.. విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను వెనక్కి రప్పించడం సవాలుగా మారింది. భారత్‌కు సవాళ్లు విసురుతున్న ఆ నేరగాళ్లు ఎవరు? తాజా పరిస్థితులేంటో విశ్లేషిద్దాం..
భారతదేశంలో ఆర్థిక నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడి విదేశాలకు పారిపోయిన నేరస్థులను తిరిగి రప్పించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఇటీవల కొంత ఫలితాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా, 26/11 ముంబై దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహావుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు అప్పగించే ప్రక్రియ విజయవంతమైంది. అమెరికా సుప్రీంకోర్టు రాణా పిటిషన్లను తిరస్కరించడంతో, అతణ్ణి ఓ ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ విజయం భారత్‌కు ఆ దేశంతో ఉన్న దౌత్య సంబంధాలను, అంతర్జాతీయ సహకారాన్ని పటిష్టం చేసే సంకేతంగా నిలుస్తోంది. అయితే, ఇలాంటి ప్రయత్నాలు ఇతర ప్రముఖ నేరస్థులైన నీరవ్ మోదీ, లలిత్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యాల విషయంలో ఆశించిన మేర ముందుకు సాగడం లేదు.



పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%ాచీదీ%)కి రూ.13,000 కోట్లకు పైగా నష్టం కలిగించి 2018లో యూకే(%ఖఖ%)కి పారిపోయిన నీరవ్ మోదీ విషయంలో భారత ప్రభుత్వం నిర్విరామంగా ప్రయత్నాలు చేస్తోంది. 2019లో లండన్‌లో అరెస్టైన నీరవ్ మోదీ, ప్రస్తుతం బెయిల్‌పై విడుదలై ఉన్నప్పటికీ, అతణ్ణి భారత్‌కు అప్పగించేందుకు యూకే కోర్టుల్లో కేసు కొనసాగుతోంది. 2021లో యూకే జిల్లా కోర్టు, ఆ తర్వాత 2022లో హైకోర్టు నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించేందుకు అనుమతి ఇచ్చినప్పటికీ, ఆ తీర్పును సవాలు చేస్తూ నీరవ్ యూకే సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అయితే, 2022 డిసెంబర్‌లో ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. ప్రస్తుతం, అతడి ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితిని సాకుగా చూపుతూ కొత్త అప్పీళ్లు దాఖలు చేసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత ప్రభుత్వం యూకేతో ఉన్న నేరస్తుల అప్పగింత ఒప్పందం ఆధారంగా ఒత్తిడి చేస్తున్నప్పటికీ, యూకే చట్టాల్లోని సాంకేతికాంశాలు, లొసుగులు ఈ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నాయి.
ఐపీఎల్ స్కామ్‌లో రూ.425 కోట్ల ఆర్థిక నేరాలకు పాల్పడి 2010లో లండన్‌కు పారిపోయిన లలిత్ మోదీ విషయంలో భారత ప్రభుత్వ ప్రయత్నాలు ఈ మధ్య ముమ్మరం చేసింది. లలిత్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, అతణ్ణి రప్పించేందుకు ఇంతవరకు వారెంట్ జారీ కాలేదు. లలిత్ మోదీ తన సామాజిక మాధ్యమ ఖాతాల ద్వారా యూకేలో, మరికొన్ని దేశాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ, భారత ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాడు. నేరస్తులను అప్పగించే విషయంలో యూకేతో ఒప్పందం ఉన్నప్పటికీ, ఈ కేసులో రాజకీయ జోక్యం, ఆధారాల సేకరణలో జాప్యం వంటి కారణాలతో పురోగతి పెద్దగా కనిపించలేదు. ఈలోగా లలిత్ మోదీ భారత పౌరసత్వాన్ని వదులుకుని పసిఫిక్ ద్వీప దేశం 'వనువటు' పౌరసత్వం తీసుకున్నాడు. నేరస్తులను అప్పగించే విషయంలో భారత్‌తో ఒప్పందాలు లేని దేశాల పౌరసత్వం తీసుకోవడం ద్వారా పూర్తిస్థాయిలో తప్పించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే లలిత్ మోదీ 'పౌరసత్వం' వ్యవహారాన్ని %ు‌ఎ%9 నెట్‌వర్క్ బయటపెట్టడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. వనువాటు ప్రభుత్వాధినేతలతో మాట్లాడింది. లలిత్ మోదీకి మంజూరు చేసిన గోల్డెన్ పాస్‌పోర్ట్ %-% పౌరసత్వాన్ని రద్దు చేసినట్టు తెలిసింది.
పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్‌లో నీరవ్ మోదీతో కలిసి రూ.13,000 కోట్లకు పైగా ఆర్థిక నేరాలకు పాల్పడిన మెహుల్ చోక్సీ 2018లో యాంటిగ్వా అండ్ బార్బుడాకు పారిపోయాడు. అక్కడి పౌరసత్వం పొందిన చోక్సీ, భారత్‌కు అప్పగింతను నిరోధిస్తూ అక్కడి కోర్టుల్లో కేసులు వేశాడు. 2021లో డొమినికాలో అరెస్టైనప్పటికీ, అతడు యాంటిగ్వాకు తిరిగి వెళ్లడం, ఆ తర్వాత ఆరోగ్య కారణాలతో బెయిల్ పొందడం జరిగింది. భారత ప్రభుత్వం యాంటిగ్వాతో దౌత్య చర్చలు జరుపుతున్నప్పటికీ, అక్కడి చట్టాలు, అంతర్జాతీయ ఒప్పందాల లోపాలు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. చోక్సీ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు చెబుతూ కోర్టుల్లో సానుభూతి కోరుతున్నాడు, ఇది వెనక్కి రప్పించే ప్రయత్నాల్లో మరింత జాప్యానికి కారణమవుతోంది.
కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ దివాలా తీసి, రూ.9,000 కోట్ల బ్యాంకు రుణాలను ఎగవేసి 2016లో లండన్‌కు పారిపోయిన విజయ్ మాల్యా కేసులో భారత్ కొంత పురోగతి సాధించింది. 2018లో లండన్‌లో అరెస్టైన మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు 2019లో యూకే కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, ఆ తీర్పును సవాలు చేస్తూ యూకే సుప్రీంకోర్టుకు వెళ్లిన మాల్యా, 2020లో అక్కడి నుంచి కూడా తిరస్కరణ ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం, అతడు యూకేలో రాజకీయ ఆశ్రయం కోసం పోరాడుతున్నాడని, లేదా ఇతర చట్టపరమైన అవకాశాలను ఉపయోగిస్తూ సమయం గడుపుతున్నాడని సమాచారం. భారత్ ఒత్తిడి పెంచినప్పటికీ, యూకేలోని రాజకీయ, చట్టపరమైన సంక్లిష్టతలు ఆ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నాయి.

తహావుర్ రాణా కేసులో విజయం భారత ప్రభుత్వానికి ఒక ఊపునిచ్చినప్పటికీ, నీరవ్ మోదీ, లలిత్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యాల విషయంలో ప్రక్రియలు ఇంకా సంక్లిష్టంగానే ఉన్నాయి. ఈ కేసుల్లో సవాళ్లు రెండు రకాలుగా కనిపిస్తాయి:

చట్టపరమైన ఆటంకాలు: యూకే, యాంటిగ్వా వంటి దేశాల్లోని న్యాయ వ్యవస్థలు నేరస్థులకు అప్పీల్ చేసుకునేందుకు పలు అవకాశాలను కల్పిస్తాయి. ఇవి నేరస్తులను వెనక్కి రప్పించే ప్రయత్నాలను ఆలస్యం చేస్తున్నాయి.

దౌత్య సంబంధాలు: అమెరికా వంటి దేశాలు భారత్‌కు సహకరిస్తున్నప్పటికీ, యూకే, యాంటిగ్వా వంటి దేశాలతో చర్చలు సంక్లిష్టంగా మారుతున్నాయి. అయినప్పటికీ, భారత ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఎన్‌ఐఏ వంటి సంస్థల ద్వారా ఆధారాల సేకరణ, అంతర్జాతీయ ఒత్తిడిని పెంచుతూ, ఈ నేరస్థుల ఆస్తులను స్తంభింపజేయడం వంటి చర్యలతో ముందుకు సాగుతోంది. తహావుర్ రాణా కేసు ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, ఇతర కేసుల్లో వేగవంతమైన పురోగతి కోసం దౌత్య, చట్టపరమైన వ్యూహాలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

భారత్‌లో నేరాలకు పాల్పడి విదేశాలకు పారిపోయిన వారిని రప్పించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు కొంత ఫలిస్తున్నప్పటికీ, పూర్తి విజయం సాధించాలంటే ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. తహావుర్ రాణా రప్పింత ఒక సానుకూల సంకేతమైతే, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా, లలిత్ మోదీల విషయంలో అంతర్జాతీయ సహకారం, చట్టపరమైన సమస్యల పరిష్కారం కీలకంగా మారనున్నాయి. ఈ ప్రక్రియలు భారత్‌లో న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచడమే కాక, ఆర్థిక నేరాలకు విదేశాలు ఇకపై ఆశ్రయం కాబోవు అనే సందేశాన్ని పంపే అవకాశం ఉంది.
ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణాను కాసేపట్లో భారత్‌కు తీసుకొస్తున్నారు %చీ×ూ% అధికారులు. ముంబైలో 26/11 ఉగ్రవాద దాడుల్లో అరెస్టు అయిన దాదాపు 16 సంవత్సరాల తర్వాత, రాణా భారతదేశానికి తిరిగి రావడానికి మార్గం సుగమం అయింది. రాణా చివరి ఆశలపై నీళ్లు చల్లిన అమెరికా న్యాయమూర్తి గురించి తెలుసుకుందాం.%ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణాను కాసేపట్లో భారత్‌కు తీసుకొస్తున్నారు %చీ×ూ% అధికారులు. గురువారం(ఏప్రిల్ 10) సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక విమానం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కాబోతోంది. ఎయిర్‌పోర్ట్ దగ్గర గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. %ూజౌూ% కమెండో బృందం సెక్యూరిటీని పర్యవేక్షిస్తోంది. ఢిల్లీలో ల్యాండ్ కాగానే రాణాను పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరుస్తారు. విచారణ కోసం రాణాను %చీ×ూ% కస్టడీ కోరే అవకాశముంది. అతని అప్పగింతను మోదీ ప్రభుత్వ దౌత్యానికి పెద్ద విజయంగా అభివర్ణిస్తున్నారు.
ముంబైలో 26/11 ఉగ్రవాద దాడుల్లో అరెస్టు అయిన దాదాపు 16 సంవత్సరాల తర్వాత, రాణా భారతదేశానికి తిరిగి రావడానికి మార్గం సుగమం అయింది. ఇంగ్లీష్ వార్తాపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక కథనం ప్రకారం, ముగ్గురు %చీ×ూ% అధికారులు, ముగ్గురు ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు రానాను తీసుకెళ్లడానికి అమెరికా వెళ్లారు. రాణా భారతదేశానికి తిరిగి వచ్చే ఈ ముఖ్యమైన దశలో, రాణా చివరి ఆశను నాశనం చేసిన న్యాయమూర్తి గురించి తెలుసుకుందాం. ఈ న్యాయమూర్తి పేరు ఎలెనా కగన్.నిజానికి, ఈ సంవత్సరం ఫిబ్రవరి 27న, తహవూర్ రాణా అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలెనా కగన్ ముందు అప్పగింతకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేశారు. దానిని మార్చి 6న తిరస్కరించారు. ఆ తరువాత రాణా భారతదేశానికి రావడానికి మార్గం సుగమం అయ్యింది. 64 ఏళ్ల కాగన్ అమెరికా సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాగన్‌ను 2010లో బరాక్ ఒబామా నియమించారు. ఆమె %ఖూ% సుప్రీంకోర్టుకు నాల్గవ మహిళా న్యాయమూర్తి. అమెరికా తొలి మహిళా సొలిసిటర్ జనరల్‌గా ఆమె గుర్తింపు పొందారు. 2009లో, ఆమె %ఖూ% సొలిసిటర్ జనరల్ అయ్యారు. మరుసటి సంవత్సరం, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాన్ పాల్ స్టీవెన్స్ పదవీ విరమణ చేసిన తర్వాత, ఒబామా ఆయన స్థానంలో కాగన్‌ను నామినేట్ చేశారు. ఆమెను %ఖూ% సెనేట్ 63-37 మెజారిటీతో నియమించింది.

ఎలెనా కగన్ రాణా పిటిషన్‌ను తిరస్కరించినప్పుడు, అమెరికా ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్‌కు కూడా అప్పీల్ చేసుకున్నాడు. ఈ పిటిషన్‌ను %ఖూ% సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరి ముందు ఉంచారు. జస్టిస్ క్లారెన్స్ థామస్, జస్టిస్ శామ్యూల్ అలిటో, జస్టిస్ సోనియా సోటోమేయర్, జస్టిస్ ఎలెనా కాగన్, జస్టిస్ నీల్ ఎం. గోర్సుచ్, జస్టిస్ బ్రెట్ ఎం. కవాన, జస్టిస్ అమీ కోన్ బారెట్, జస్టిస్ కేతాంజీ బ్రౌన్ జాక్సన్ పరిశీలించారు. కానీ ఇక్కడ కూడా రాణా చెప్పిన విషయం పని చేయలేదు. తాను ముస్లిం, పాకిస్తానీ, ఇస్లామాబాద్ సైన్యంలో భాగం కాబట్టి భారతదేశంలో మరిన్ని దారుణాలను ఎదుర్కోవాల్సి రావచ్చని రాణా అమెరికా సుప్రీంకోర్టులో ప్రతిపాదించిన వాదనలలో ఒకటి. దీంతో పాటు, అతను తన ఆరోగ్యం క్షీణిస్తోందని కూడా ఉదహరించాడు. కానీ అతని మాటలు కోర్టులో పనిచేయలేదు.

తహవూర్ రాణా భారతదేశానికి తిరిగి రాకముందే దేశంలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా ఢిల్లీలో అదనపు భద్రతను పెంచారు. హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సన్నాహాలకు సంబంధించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మధ్య సమావేశం కూడా జరిగింది. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ తపన్ డేకా, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, %చీ×ూ% డైరెక్టర్ సదానంద్ వసంత్ డేటే పాల్గొన్నారు. రాత్రి ఆలస్యంగా, హోం మంత్రిత్వ శాఖ రాణాకు వ్యతిరేకంగా జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్‌ను నియమిస్తూ గెజిటెడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 3 సంవత్సరాల కాలానికి, కేసు విచారణ పూర్తయ్యే వరకు, ఏది ముందు అయితే అది వరకు మాన్ నియమితులయ్యారు.

క్రూరత్వానికి వ్యతిరేకంగా అమెరికా చట్టాలు, ఐక్యరాజ్యసమితి సూత్రాలను ఉటంకిస్తూ రాణా అప్పగించడాన్ని వ్యతిరేకించారు. కానీ కోర్టు అతని వాదనలను అంగీకరించలేదు. భారతదేశానికి సరెండర్ వారెంట్ అందినప్పుడు, అధికారుల బృందం విదేశీ నేల నుండి పారిపోయిన నేరస్థుడిని తీసుకురావడానికి వెళ్ళింది. భారతదేశానికి వచ్చిన తర్వాత రాణా చేసే మొదటి పని అతని వైద్య పరీక్ష. అంతేకాకుండా, అతన్ని వీడియో లింక్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచవచ్చు. రాణా పాకిస్తాన్ కు చెందినవాడు. కానీ అతను చాలా కాలంగా కెనడియన్ పౌరుడిగా ఉన్నాడు. ప్రస్తుతం, అతను అమెరికాలోని లాస్ ఏంజిల్స్ నగరంలోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచారు. రాణా లష్కరే తోయిబాకు చెందిన డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సన్నిహితుడు. 26/11 ముంబై దాడుల ప్రధాన కుట్రదారుడిగా భావిస్తున్నారు.ఇదిలావుంటే, లష్కర్ టెర్రరిస్ట్ తహవూర్ రాణాపై పాకిస్తాన్ దొంగ నాటకం మొదలుపెట్టింది. రాణా తమ పౌరుడు కాదని, ఆయనకు కెనడా పౌరసత్వం ఉందని బుకాయిస్తోంది. రాణా పాక్ పౌరసత్వాన్ని పునరుద్ధరించుకోలేదని ఇస్లామాబాద్‌లో దౌత్యవర్గాలు వెల్లడించాయి. పాక్ అడ్డాగా లష్కర్-ఏ-తాయిబా సంస్థ ముంబై దాడులకు కుట్ర పన్నిన విషయం అందరికి తెలిసిందే. అయినప్పటికి రాణాతో తమకు సంబంధం లేదని పాక్ బుకాయిస్తోంది. వాస్తవానికి పాకిస్తాన్ అరాచకాలను వెలుగు లోకి తీసుకురావడానికి రాణా విచారణ ఉపయోగపడుతుందని భారత్ భావిస్తోంది. అంతర్జాతీయంగా తమ పరువు పోతుందన్న భయం పాకిస్తాన్ ప్రభుత్వాన్ని వెంటాడుతోంది.

# భారత్, పాక్ అత్యున్నత పురస్కారాలు..

# భారత రత్న, నిషాన్-ఎ-పాకిస్థాన్ అందుకున్న ఏకైక వ్యక్తి ఎవరో తెలుసా?

భారత మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ భారతరత్న మరియు నిషాన్-ఎ-పాకిస్తాన్ అవార్డులను అందుకున్న ఏకైక వ్యక్తి. ప్రధానిగా సేవలందించిన ఆయన తన సింప్లిసిటీ, క్రమశిక్షణకు పేరుగాంచారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన రాజకీయ జీవితం గురించి కొన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం..

భారత ప్రభుత్వం అందించే అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న, అలాగే పాకిస్థాన్ ప్రభుత్వం అందించే వాళ్ల దేశ అత్యున్నత పౌర పురస్కారం నిషాన్-ఎ-పాకిస్థాన్ అవార్డులు అందుకున్న ఏకైక వ్యక్తి ఉన్నారు. ఆయన మన భారతీయుడే. పైగా మన దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి, దేశ ప్రధానిగా కూడా సేవలు అందించారు. ఆయన మరెవరో కాదు.. భారత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్. భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక మహోన్నత వ్యక్తి మొరార్జీ దేశాయ్. ఆయన గుజరాత్‌లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. తన సింప్లిసిటీ, క్రమశిక్షణ, ప్రజా సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు పేరుగాంచిన దేశాయ్.. 1977 నుంచి 1979 వరకు భారత నాల్గవ ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెసేతర ప్రభుత్వానికి నాయకత్వం వహించిన మొదటి నాయకుడిగా భారత ప్రజాస్వామ్యంలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.

తన సుదీర్ఘమైన, ప్రభావవంతమైన రాజకీయ జీవితంలో అనేక కీలక పదవులను నిర్వహించారు దేశాయ్. ఏప్రిల్ 10, 1995న 99 సంవత్సరాల వయసులో ముంబైలోని ఒక ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా.. ఆయన జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం%్‌ౌ% భారతదేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలు అయిన భారతరత్న, నిషాన్-ఎ-పాకిస్తాన్ రెండింటినీ అందుకున్న ఏకైక భారతీయుడు అనే అరుదైన ఘనత దేశాయ్ కలిగి ఉన్నారు. మెరుగైన భారతదేశం-పాకిస్తాన్ సంబంధాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషిని గుర్తించి, 1990లో ఆయనకు నిషాన్-ఎ-పాకిస్తాన్ అవార్డు లభించింది. ఒక సంవత్సరం తరువాత 1991లో దేశానికి ఆయన చేసిన అసాధారణ కృషికి భారతదేశం ఆయనకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది.






రాజకీయ జీవితం..

మొరార్జీ దేశాయ్ రాజకీయ ప్రయాణం ఎంత ప్రభావశీలంగా ఉందో అంతే సంఘటనలతో కూడుకున్నది. 1952లో బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులవడం ప్రారంభించి, ఐదు దశాబ్దాల పాటు భారత పాలనలో అత్యంత కీలకమైన పదవులను ఆయన నిర్వహించారు. 1956లో భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో జాతీయ రాజకీయాల్లో ఆయన ఎదుగుదల కొనసాగింది, ఆ తర్వాత 1958లో ఆర్థిక మంత్రి పదవికి ఎదిగారు. ఆర్థిక విషయాలలో ఆయనకున్న నైపుణ్యం ఆయనకు రికార్డు స్థాయిలో 10 సార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను తెచ్చిపెట్టింది. 1967లో దేశాయ్ ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. అయితే, 1969లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత అసమ్మతివాదులతో జతకట్టినప్పుడు, గాంధీ అధికార నాయకత్వ శైలిని ఆయన సవాలు చేశారు. 1975లో ఇందిరా గాంధీ ప్రకటించిన అత్యవసర పరిస్థితి కాలంలో దేశాయ్ రాజకీయ జీవితంలో ఒక నిర్ణయాత్మక అధ్యాయం బయటపడింది. అనేక మంది ప్రతిపక్ష నాయకుల మాదిరిగానే, ఆయనను కూడా అరెస్టు చేసి నిర్బంధించారు. నెలల తరబడి కస్టడీలో గడిపిన తర్వాత, జనవరి 1977లో, సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆయన విడుదలయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ నాయకుడిగా మొరార్జీ దేశాయ్ భారతదేశపు మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా ఎంపికయ్యారు.

ప్రధానమంత్రిగా దేశాయ్ తన పదవికి బలమైన క్రమశిక్షణ, నైతిక నిజాయితీని తీసుకువచ్చారు. దశాబ్దంలోపు పేదరికాన్ని నిర్మూలించి, దేశ నైతిక, ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో మద్య నిషేధాన్ని అమలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అయితే, జనతా పార్టీలోని రాజకీయ కలహాల కారణంగా 28 నెలల పాలన తర్వాత ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. మొరార్జీ దేశాయ్ తాను బోధించిన విలువలకు అనుగుణంగా జీవించారు. పార్లమెంటులో అయినా, ప్రజా జీవితంలో అయినా, రాజకీయంగా నష్టపోయినప్పటికీ, ఆయన సూత్రాలపై దృఢంగా నిలిచారు.